

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 3 | జనవరి | 2026 | పేజీలు : 21




# విశేష ఆదరణ పొందుతున్న సూర్య నేటి దిన పత్రిక

### సూర్య నేటి దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

వరంగల్, జనవరి 2, మేజర్ న్యూస్: ప్రజలకు నిరంతరం నిజమైన, నిస్పక్ష పాత వార్తలను అందిస్తూ విశేష ఆదరణ సూర్య నేటి దిన పత్రిక పొందుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం సూర్య నేటి దిన పత్రిక క్యాలెండర్ ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

# పొగ మంచు....



### లైట్ ఆర్పితే సరిగా కనిపించని రహదారి

### జాతీయ రహదారులపై తస్మాత్ జాగ్రత్త

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 2: శీతాకాలం పొగ మంచు రహదారులను కమ్మేస్తోంది. శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పొగ మంచు తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగ మంచు రహదారులను మిగతా 2లో..

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హీరోయిన్ డింపుల్ హయాతి



2 లో

## వరంగల్ నగర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్ సుధారాణి



2 లో

## మేడారం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తద్దు

ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అభివృద్ధి పనుల పరిశీలన.... అధికారులతో సమీక్ష

మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి



4 లో

## సారలమ్మ ప్రధాన ఆర్చి భీమ్ పనులు వేగవంతంగా చేయాలి

పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

2 లో





# విశేష ఆదరణ పొందుతున్న సూర్య నేటి దిన పత్రిక

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మొదటి పేజీ తరువాయి..

కలెక్టర్ మాట్లాడుతూ సూర్య నేటి దినపత్రిక ప్రజా సమ్యలను వెలుగులోకి తీసుకొస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపిఆర్ఓ ప్రేమలత, సూర్య బ్యూరో చీఫ్ బచ్చు పురుషోత్తం, వరంగల్ ఇంచార్జ్ చిదురాల వేణుగోపాల్, గీసుకొండ రిపోర్టర్ కోల విష్ణు చందర్, నర్సంపేట ఆర్సి వైనాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు



భూపాలపల్లి టౌన్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య:నూతన సంవత్సరం సందర్భంగా భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ శుక్రవారం తెలంగాణ ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హీరోయిన్ డింపుల్ హయాతి



హనుమకొండ, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి అమ్మవారిని హీరోయిన్ డింపుల్ హయాతి, చిత్ర బృందం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ఓరుగంటి పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.



# వరంగల్ నగర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా


### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

గ్రేటర్ వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్ సుధారాణి

హనుమకొండ టౌన్, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి తో విస్తృతంగా చర్చించి వినతిపత్రాలు సమర్పించారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రస్తుతం ఉన్న 66 డివిజన్లను జనాభా, విస్తీర్ణం పెరుగుదల దృష్ట్యా పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు. వరంగల్ నగరం రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పాలనా సౌలభ్యం కోసం డివిజన్ల సంఖ్య పెంపు అవసరమని స్పష్టం చేశారు. కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను రైల్వే శాఖ ద్వారా వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే రైల్వే అధికారులు సర్వే పూర్తి చేసిన విషయాన్ని సీఎంకి వివరించి, తదుపరి చర్యలు త్వరగా



చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, మాడ వీధుల నిర్మాణం జరుగుతున్న అంశాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కి వివరించారు. భద్రకాళి అమ్మవారి దర్శనానికి వరంగల్కు రావాలని ముఖ్యమంత్రి ని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.



# పొగ మంచు....

మొదటి పేజీ తరువాయి..

కమ్మేయడంతో వాహనాల రాకపోకలు బ్రేక్ వేస్తోంది. ఉదయం ఎనిమిది వరకు రోడ్డు, పరిసరాల్లో ఎటు చూసినా చట్టమైన పొగమంచే. పొగ మంచు కారణంగా రహదారులు స్పష్టంగా కనిపించవు. చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో పొగ మంచు మరింత ఎక్కువగా పేరుకుపోతుంది. ఇటు వంటి పరిస్థితుల్లో వాహనాలను నడిపేటప్పుడు ఖచ్చితమైన జాగ్రత్తలను పాటించాలి. వాహనం లో తప్పని సరిగా లైట్ల ను వెలిగించి ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ హెడ్ లైట్ లతో సహా మిగితా లైట్ లను ఆర్పి వేయొద్దని , లైట్లు వెలిగి ఉంటేనే ఇతర వాహనదారులు స్పష్టంగా గుర్తించేందుకు అవకాశం ఉంటుందని పలువురు తెలిపారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఎదురుగా వచ్చే వాహనాలు ఢీ కొనే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు. సాధారణంగా అర్ధరాత్రి నుంచి తెల్లవారు జామున రోడ్డు ప్రమదాలు ఎక్కువగా జరుగుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. మంచు కారణంగా మరింత ప్రమా దం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు. సరైన జాగ్రత్తలు పాటించకుండా వాహనాలు నడపడం వల్లే తెల్లవారు జామున ఎక్కువ ప్రమదాలు చోటుచేసుకుంటున్నాయి. రహదారుల పక్కన ఆగి ఉన్న వాహనాలను గుర్తించలేకపోవడం తో వేగంగా వచ్చే వాహనాలు వాటిని ఢీ కొంటున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్డు పక్కన బండి నిలిపి ఉంచినప్పుడు హెడ్ లైట్ లతో పాటు వెనుక లైట్లు కూడా వెలుగుతూ ఉండాలి. దీని వల్ల ఇతర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, నిలిపి ఉంచిన వాహనం ఉనికిని గుర్తించేందుకు అవకాశం లభిస్తుంది. ప్రమాదాలను నివారించడం సులువు. వాహనం చుట్టూ రేడియం టేప్ తప్పని సరి. దీని వల్ల మంచు కురిసే సమయం లోనూ వాహనం ఉనికి తెలుస్తుంది. చాలా వరకు వాహనదారులు ఈ చిన్న నిబంధనను పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

# సారలమ్మ ప్రధాన ఆర్చి భీమ్ పనులు వేగవంతంగా చేయాలి

### పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి జనవరి 2మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ఆవరణలో జరుగుతున్న మాస్టర్ ప్లాన్ అభివృద్ధిలో భాగంగా సారలమ్మ వన దేవత ప్రధాన ఆర్చి పి.టీ. భీమ్ ను అమరిక పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ప్రారంభించారు.మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ ప్రధాన ఆర్చి పి.టి. భీమ్ అమరిక పనులను, మోడల్ క్యూలైన్స్ నిర్మాణ పనులు,గద్దెల చుట్టూ ఏర్పాటు చేసే గ్రిల్స్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారలమ్మ ప్రధాన ఆర్చి పిటి భీమ్ అమరికా పనులు ప్రారంభించడం జరిగిందని పిటి భీమ్ పైన సారలమ్మ వనదేవత వంశవృక్షం, కోయ బొమ్మల లిపి, చిత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆలయ పూజారులు,గుత్తేదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి



**ఐదవ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం**

**5వ బెటాలియన్లో ఏఆర్ కు మారిన పోలీస్ సిబ్బందికి సన్మానం**

గోవిందరావుపేట, మార్చి 2 (మేజర్ న్యూస్ సూర్య): విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఐదవ బెటాలియన్ కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రతేక పోలీస్ శాఖకు చెందిన 5వ బెటాలియన్లో విధులు నిర్వహిస్తున్న తొమిది మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ స్టేట్ ప్రతేక పోలీస్ సంస్థ నుండి ఆరమ్డ్ రిజర్వ్ సంస్థకు మార్పు పొందిన సందర్భంగా వారికి శుక్రవారం గౌరవాభివందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం, మార్పు పొందిన పోలీస్ సిబ్బందిని శాలువా, జ్ఞాపిక అందజేసి అభినందించారు. వారు తమ సేవా కాలంలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం ప్రశంసనీయమని కమాండెంట్ కొనియాడారు. ఏఆర్ సంస్థలోకి మారిన తర్వాత కూడా పోలీస్ సిబ్బంది అదే నిబద్ధతతో, ప్రజల భద్రత కోసం మరింత ఉత్తమ సేవలు అందించాలని కమాండెంట్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

## గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక, శ్రీనివాస్ దంపతులకు సన్మానం



గణపురం రూరల్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య:గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులను వార్డ్ సభ్యులు కోడెపాక అనిల్ లను శుక్రవారం గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను,గుడ్డుతో భోజనం,ఉచిత దుస్తులు,ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత నోటుపుస్తకాలు పంపిణీ చేసి పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ,గ్రామంలోని ప్రతీ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివేందుకు తన సహాయ సహకారాలను అందిస్తానని,అలాగే మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలంధర్ ,శ్రీధర్.చంద్రమౌళి,స్వర్ణలత లు పాల్గొన్నారు.





## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన సర్పంచ్ కొండ గొర్ల బాపు

మహా ముత్తారం జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ద్వారా త్రాగు నీళ్లు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం మహా ముత్తారం గ్రామ సర్పంచ్ కొండ గొర్ల బాపు ప్రారంభించారు ప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి నీరు అందించడం, ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకొని శారీరక దృఢత్వాన్ని పెంచుకొని మానసికంగాసిద్ధం ఐ చదువుపై దృష్టిని సారించవచ్చని అన్నారు. తహసిల్దార్ దండు శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి నిశాంత్ మాట్లాడుతూ పాఠశాలకు ఆర్వో ప్లాంట్ ను అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ సురేందర్, ఎక్స్ జెడ్పిటిసి లింగమల్ల శారద దుర్గయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి, కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ రాజమల్లు,గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ శైలజ , ఉప సర్పంచ్, రామ్మోని పూజిత, వార్డ్ మెంబర్లు, నాయుడు మంథమ్మా, బచ్చల లక్ష్మణ్,స్థానిక సీనియర్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్ హట్కర్ దేవ్ సింగ్ జాటోత్ రాంసింగ్, భూఖ్యా మంజుల, రఘుపతి రెడ్డి మధుకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్ పరిసరాల్లో సర్పంచ్ తనిఖీలు

**పారిశుధ్యంపై కఠిన ఆదేశాలు**

**గ్రామ శుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు**



ఏటూరునాగారం, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని బస్టాండు పరిసర ప్రాంతాలను సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.శుక్రవారం పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులతో కలిసి స్థానిక బస్టాండ్ ఆవరణలో పారిశుధ్య పనులను, మరుగుదొడ్లను పరిశీలించారు.బస్టాండ్ ఆవరణలోని మరుగుదొడ్లను పరిశీలించి, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిత్యం బ్లీచింగ్, ఫినాయిల్ ఉపయోగించిపరి శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. బస్టాండ్ సమీపంలోని హోటళ్ల వద్ద ఉన్న మురుగు కాలువలు, డ్రైనేజీ గుంతలను పరిశీలించిన సర్పంచ్,హోటళ్ల నుండి వెలువడే వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోయి మురుగు నీరు నిలిచిపోవడంపై హోటల్ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. డ్రైనేజీలు బ్లాక్ అవ్వకుండా పూడిక తీయించాలని, మురుగు నీరు రోడ్లపైకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి, సిబ్బందికి సూచించారు.నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని గ్రామ ప్రజలనుద్దేశించి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### టెట్ పరీక్షకు హాజరవుతున్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి

**టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య**

**టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ**




ఏటూరునాగారం,జనవరి 2,మేజర్ న్యూస్ సూర్య:టెట్ పరీక్షలకు హాజరవుతున్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను ఏటూరునాగారం మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ టెట్ పరీక్షకు హాజరవుతున్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పత్రి కిరణ్, పొడెం ప్రసాద్, కోశాధికారి మండపు సంతోష్, ఉపాధ్యాయులు రజిని, రజిత, వంశి ప్రశాంత్, బుచ్చయ్య, నాగరాజు, సూర్య, సతీష్ పాల్గొన్నారు.

# మేడారం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తద్దు



తాడ్వాయి జనవరి 02మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఈనెల 28 నుంచి జరిగే మహా జాతరను సమర్థవంతంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ అధికారుల సమక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మొదటగా మేడారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.తదనంతరం ఏర్పాటుచేసిన అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు లక్షలాది ప్రజలు తరలివస్తారని, దానికనుగుణంగా పార్కింగ్, ట్రాఫిక్ జామ్ కాకుండా భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఎంతో దూరం నుండి భక్తులు వస్తారని వారికి దర్శనం సాఫీగా జరిగేలా తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని గత జాతరలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఆయా జోన్ లలో, సెక్టార్ లలో తిరిగి పని చేయాలని




సూచించారు.జాతరకు ఎంత సిబ్బంది అవసరమైతే అంత మందిని తీసుకోవాలని,బందోబస్తుకు వెనకాడొద్దని మేడారం జాతర సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచన చేశారు. ఎట్టి పరిస్థితులను ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని జాతరకు వచ్చి వెళ్లే వాహనాల దారి మళ్లింపు విషయమై ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సిపి అంబర్ కిషోర్జా ఐపిఎస్, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం ,మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరిష్, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ ఐపీఎస్,రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్ ,అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు,ఎస్ ఐ లు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వరరావు, అచ్చ కమలాకర్, జగదీష్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

### ఎస్సి జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ మహర్



తొర్రూర్ జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య) : విద్యార్థి నిరుద్యోగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎస్సి జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ అన్నారు. శుక్రవారం తొర్రూర్ లో పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ రాష్టము లో నెల కొన్న విద్యారంగా నిరుద్యోగ సమస్యల పరిష్కారనికి ప్రభుత్వం కృషిచేయ్యాలని తెలిపారు. విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్ మెట్, విడుదల చెయ్యాలని ,నిరుద్యోగ యువ తకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్షిప్ రాక పేద మధ్య తరగతి విద్యార్థులు ప్రయివేట్



కళాశాల్లో పీజులు కట్టాలేక అనేక ఇబ్బదులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం స్కాలర్షిప్ వస్తుందని కళాశాల్లో చేరిన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షల మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి నిరుద్యోగుల సమక్షంలో దశల వారి ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సురేష్, ప్రవీణ్,శ్రీను ,నరేష్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతి బదిలీపై వెళుతున్న డిఏఓ

### విజయనిర్మలను సన్మానించిన జిల్లా అధికారుల సంఘం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 2,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్ (ఆత్మ) గా వరంగల్ కు పదోన్నతి పొందారు.పదోన్నతి బదిలీపై వెళుతున్న సందర్భంగా జిల్లా అధికారులు డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహమూర్తి, హార్టికల్చర్ అధికారి మరియాన్న, పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, అగ్రికల్చర్ శ్రీనివాసరావు, మురళి, హార్టికల్చర్ సూపర్డెంట్ శ్రీనివాస్, తదితరులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఉద్యోగుల సర్వీసులో బదిలీలు,పదోన్నతులు సహజమని ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర వహించిన విజయనిర్మల గారి సేవలను కొనియాడారు, నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ శాఖ అధికారిని సరితను అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది జావేద్, ఏవోలు అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ను కలిసిన టీడబ్ల్యూజేఏ అధ్యక్షుడు రాంకుమార్



వరంగల్, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోత్ రామ్ కుమార్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యంగా గిరిజన వర్గాల సంక్షేమం, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చ జరిగింది. గిరిజన జర్నలిస్టుల సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లను రాంకుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ జర్నలిస్టులు సమాజానికి దిశానిర్దేశం చేసే సైనికులని అన్నారు.గిరిజన వర్గాల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.

# యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ సత్య శారద



చెన్నారావుపేట జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం లింగగిరి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం పర్యటించి యూరియా నిల్వలు, పంపిణీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సరఫరా జరగాలని అధికారులను ఆదేశించారు. నిల్వల వివరాలు,





రికార్డులు, పంపిణీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ పారదర్శకతతో పని చేయాలని స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.



యువతకు జాబ్ గ్యారెంటీతో

## ఉచిత స్కిల్ ట్రైనింగ్

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 2 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఎల్ఎస్సి సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం 100 శాతం ప్లేస్మెంట్తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. శిక్షణ తర్వాత ఉద్యోగ అవకాశాలను కల్పించడంపై దృష్టి సారిస్తారని, తద్వారా శిక్షణ పొందిన వారు తక్షణమే ఉద్యోగంలో చేరవచ్చన్నారు.మంచి ఉద్యోగం లో సెటిల్ కావాలని అనుకున్న వాళ్లకి ఇది ఒక సువర్ణ అవకాశమన్నారు.శిక్షణ అనంతరం నెలకు 13 వేల నుంచి 18 వేల వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన డ్రైవ్లో 40 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారు.

# గూడూరులో ఘనంగా పి.ఆర్.టి.యు.టి.ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

గూడూరు జనవరి 2 మేజర్ న్యూస్( సూర్య): శుక్రవారం రోజున గూడూరు మండల కేంద్రంలోని జెడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) పాఠశాలలో ( పి ఆర్ టి యు టి ఎస్ ) మండల శాఖ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి జే. రవికుమార్ హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరారు, అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులు నిబద్ధతతో విధులను నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.





టి ఆర్ టి యు టి ఎస్ గూడూరు మండల అధ్యక్షులు సోనబోయిన రవిచంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలైన పి.ఆర్.సి ( పిఆర్సి ) అమలు, సి.పి.ఎస (సీపీస్) రద్దు, పెండింగ్ డీఏల మంజూరు, సరెండర్ లీవ్స్, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల క్లియరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.మండల ప్రధాన కార్యదర్శి మండలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ ( టెట్ ) పరీక్ష నుండి మినహాయింపు కల్పించేలా గౌరవ ఎమ్మెల్సీ పింగలి శ్రీపాల్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఏ. సుజాత, ఫరూక్, మంగీలాల్, సత్యనారాయణ . చింత బాలయ్య, శ్రీ పొనుక విజయ్. జిల్లా బాధ్యులు: తోగరు కమలాకర్ రెడ్డి, షాహెద్ అలీ, బాలమురళి, దిడ్డి అనిల్, ఊక లక్ష్మయ్య, పగడయ్య, రమేశ్. మండల బాధ్యులు: ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, వాంకుడోత్ గోపినాథ్, సిహెచ్ అనిత, గట్టు రజిత, మంచోజు మనోహర్, ఏం అశోక్, కొలువుల రాము పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

### బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీర బాలాజీ నాయక్

### అడ్వాలపల్లి సర్పంచ్ అజ్మీర సారక్క

### అనారోగ్యంతో మృతి చెందిన కొత్తపల్లి సుమన్ కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సాయం

మల్హర్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొత్తపల్లి సుమన్ కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, నూతన సర్పంచ్ అజ్మీరా సారక్క వార్డు సభ్యులతో కలిసి పరమ ర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి రూ 5000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. కొత్తపల్లి సుమన్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి అన్ని విధాలుగా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు



రాజేదర్ వార్డు సభ్యులు అజ్మీరా రాజు (పర్స్), అజ్మీరా రాజు, కొత్తపల్లి తిరుమల-రణధీవ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య, ఇప్ప కృష్ణకర్, అజ్మీరా రాజు, అజ్మీరా బాలకిషన్,అజ్మీరా తిరుపతి, నాంపల్లి సురేష్ , ఇప్ప దేవేందర్, బానోత్ శ్రీను. గ్రామస్థులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలే మార్గం

### సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



ఏటూరునాగారం,జనవరి 2,మేజర్ న్యూస్ సూర్య: భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలే మార్గమని స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాల యం ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇంకుడు గుంతను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జల మట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి ఎద్దడి కలగకుండా ఉండాలంటే వర్షపు నీటిని, వృధాగా పోయే నీటిని భూమిలోకి మళ్లించాలని సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ ఇంకుడు గుంత గ్రామస్తులందరికీ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతి వార్డులో వార్డు సభ్యులు ప్రజలను చైతన్య పరిచి, ఇంటింటికీ ఇంకుడు గుంతలు ఉండేలా చూడాలని కోరారు. తద్వారా గ్రామంలో మురికి నీరు నిల్వ ఉండకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి రమాదేవి,ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య,కావిరి చిన్ని (నరసయ్య), వార్డు సభ్యులు,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ బండి స్వామి ని సన్మానించిన వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్




మల్హర్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామా పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బండి స్వామి శుక్రవారం తాడిచెర్ల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఇటివల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించి మొదటి సారిగా ప్రభుత్వ ఆసుపత్రికి రావడంతో తాడిచెర్ల పిహెచ్ సి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ పూల బోకే అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిగా ఉత్తమ సేవలు అందజేస్తున్న వినయ్ భాస్కర్ ను సర్పంచ్ బండి స్వామి అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజారోగ్యానికి తీసుకుంటున్న సేవలను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రాజ్ నారయణ, ఎక్సరే టెక్నీషియన్ గాదె ప్రసాద్, డాట ఎంట్రీ ఆపరేటర్ బడితల చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చెల్పూర్ పరిధిలో విద్యుత్ సరఫరా కు అంతరాయం

గణపురం రూరల్ జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ సబ్ స్టేషన్ పరిధిలో నేడు శనివారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 33/11కేవీ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెల్పూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు నిర్వహించడం జరుగుతుందని చెల్పూర్ సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించా లని వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

# ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

### రాతి చిత్రాలపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలి

### తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య

తాడ్వాయి జనవరి 02మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులను జాతీయ కమిటీ ఆధ్వర్యంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య పరిశీలించారు.స్వాగత ద్వారాలు, గద్దెల చుట్టూ ఏర్పాటు చేసిన స్తంభాల పై ఉన్న చిత్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీల ఆరాధ్య దేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు నిధులు కేటాయించి,ఆదివాసీల చరిత్ర ను ప్రపంచానికి తెలిసేలా పనులు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం,మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆదివాసీలు ప్రకృతి ఆరాధకులుగా ఉంటూ ప్రత్యేకమైన జీవన విధానంతో, సంస్క ృతి,సంప్రదాయాలను అవలంబిస్తున్నారని, అటువంటి విధానం కలిగిన ఆదివాసీలకు హిందూత్వ మూలాలు అంటగట్టే ప్రయత్నం చేయడం సరియైన పద్ధతి కాదని,ప్రధాన ముఖ ద్వారం మీద ఉన్న తిరుగలగా ఉన్నా స్వస్తిక్ గుర్తు, పగిడిద్దరాజు గద్దెల వద్ద ఉన్న రాతి చిత్రాల పై ఉన్న శంఖు,చక్రాలు, తిరునామాలు ఆదివాసి సంస్క ృతి లోలేవని, వీటిని పెట్టడం ద్వారా ఆదివాసి చరిత్రను రాబోయే తరానికి తప్పుగా తెలియజేసినట్టే అన్నారు. ప్రభుత్వం దీని పై స్పందించి ఈ చిత్రాల పై పునఃపరిశీలన చేసి ఆదివాసి సంస్క ృతి సంప్రదాయాల ను పరిరక్షించాలని కోరారు. కోయ తెగ సాంస్క ృతిక సాంప్రదాయాల్లో



పెద్దమనుషులు, పడిగెలు కుట్టే కళాకారులు, కోయ పురాణం చెప్పే కోయ కళాకారుల ప్రాతినిధ్యం ఉంటుంది.అభిప్రాయ సేకరణ లేకుండా ఈ నిర్మాణంలో వారిని భాగస్వామ్యం చేసుకోకపోవడం ఈ సమస్యలు ఉత్పన్నం అవుతుందని తెలిపారు.వెంటనే ఈ సాంస్క ృతిక వ్యవస్థలో ఈ కళాకారులను కోయ పెద్ద మనుషుల్ని కలుపుకొని పునర పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ వాసం రామక్రిష్ణ,గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ,తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్ పొడేం రత్నం,యాసం రాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు వట్టం కన్నయ్య,పూనెం శ్రీను,పాయం జానకి రమణ,మడకం చిట్టిబాబు, వట్టం జనార్ధన్, ములుగు జిల్లా అధ్యక్షకార్యదర్శులు చందా మహేష్,కాపుల సమ్మయ్య,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సువర్ణపాక వేంకట రత్నం,చీమల శివకుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షకార్యదర్శులు దుగ్గరపు వీరభద్రం,చింత వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ ఎంపీడీవోలను కలిసిన బిఆర్ఎస్ సర్పంచు లు



గణపురం రూరల్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: బి ఆర్ ఎస్ సర్పంచ్ లు మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ల ను పరశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనంజయ్ కొండాపూర్ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ నగరంపల్లి ఉప సర్పంచ్ దంసాని శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్ సీనియర్ నాయకులు చాడ కిష్ట స్వామి మామిడి రమణాకర్ మామిడి బాలకృష్ణ నగరంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడబోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా కొత్తగట్టు రాజేందర్



గీసుగొండ జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘ మండల అధ్యక్షుడిగా కొత్తగట్టు రాజేందర్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో కంబాల కోటి ఆధ్వర్యంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి,జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం,మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా యువజన అధ్యక్షులు పోలు అమర్ చంద్ హాజరై అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా,మండల అధ్యక్షుడిగా కొత్తగట్టు రాజేందర్, ఉపాధ్యక్షుడిగా ఎంబాడి పరమేశ్వర్,ప్రధాన కార్యదర్శిగా దూల మహేందర్, యువజన సంఘ అధ్యక్షుడిగా మేకల రాజు,యువజన సంఘ ప్రధాన కార్యదర్శిగా కంబాల రాజమౌళిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం నాయకులు ఎంబాడి నరసింహ స్వామి, ఎంబాడి సారంగం,బోనాల అశోక్,ఆలేటి సాంబమూర్తి,జూల రమేష్,మంద రమేష్, నకినబోయిన నాగరాజు, మండల నాగరాజు తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మల్హార్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : మల్హార్ రావు మండలంలోని రుద్రారం గ్రామంలో మాజీ సర్పంచ్ పగడాల నారాయణ తల్లి రాజవ్వ శుక్రవారం మరణించగా విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ రుద్రారం గ్రామానికి చేరుకుని రాజవ్వ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజవ్వ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొయ్యూరు లో క్లీన్ అండ్ గ్రీన్

### డివైడర్ కు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలు, మట్టి తొలగింపు



మల్హార్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు గ్రామంలో నూతన సర్పంచ్, కొండ రాజమ్మ,ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ ల ఆధ్వర్యంలో శుక్రవారం కొయ్యూర్ బస్టాప్ డివైడర్ కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లు మరియు దుమ్ము, మట్టిని పంచాయతీ సిబ్బంది తో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, ట్రాక్టర్ తో క్లీన్ గా చేసి చెత్త చేదారాన్ని తొలిగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వేల్పుల వెంకటేష్, లాకావత్ తిరుపతి, కుంభం సమ్మి రెడ్డి, ప్రశాంత్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పార్క్ లలో సీజనల్ ఫ్లవర్ ప్లాంట్ లను నాటండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### పబ్లిక్ గార్డెన్, చిల్డ్రన్స్ పార్క్, ఏకశిలా పార్క్ లలో క్షేత్ర స్థాయిలో పరిశీలన

హనుమకొండ టౌన్, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య;పార్క్ లలో సీజనల్ ఫ్లవర్ ప్లాంట్ లను నాటాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హార్టికల్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హన్మకొండ పరిధి లోని పబ్లిక్ గార్డెన్, బాలసముద్రం లోని చిల్డ్రన్స్ పార్క్, జయశంకర్ ఏకశిలా పార్క్ లలో క్షేత్ర స్థాయిలో పర్యటించి సమర్ధవంతంగా నిర్వహణకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ శీతాకాలం దృష్ట్యా సీజన్ లో పుష్పించే పూల మొక్కలను నాటడం వల్ల పార్క్ ల ఆవరణలు ఆహ్లాదకరం గా ఉంటాయని, పార్క్ లను శుభ్రం గా క్లీన్ చేయించడంతో పాటు సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని తెలిపారు. పార్క్ లలో రాలిపోయిన, ఎండి పోయిన ఆకుల వ్యర్థాలు చెత్త చెదారం బయో మాన్యూర్ గా ఉపయోగ పడుతుందని, ఇట్టి వ్యర్థాలను బాల సముద్రంలోని బయో గ్యాస్ ప్లాంట్ కు తరలించి వినియోగించేలా చూడాలని కమిషనర్ హార్టికల్టర్ అధికారికి సూచించారు. కార్యక్రమం లో సి హెచ్ ఓ రమేష్ ,హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.



## ఆరేపల్లి సర్పంచ్ మల్లయ్య యాదవ్ కు ఘన సన్మానం

టేకుమట్ల జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ఆరేపల్లి గ్రామ సర్పంచ్ కుర్రే మల్లయ్య యాదవ్ కు అంగన్వాడి టీచర్ సండే సారి రమ్య శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆరేపల్లి సర్పంచ్ కుర్ర మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కు వచ్చే చిన్న పిల్లలకు (బాల బాలికలకు ), బాలింతలకు, గర్భిణీల కు సక్రమమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని వాడాలని, పండ్లు, పాలు, కూరగాయలు ఆకుకూరలు, తృణధాన్యాలు, పౌష్టికాహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని ఆయన అన్నారు. చిన్నపిల్లలకు,బాలింతలకు, గర్భిణీలకు స్థానిక సర్పంచ్ కుర్రే మల్లయ్య యాదవ్ చేతుల మీదుగా పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, రాజు, ఉప సర్పంచ్ గురజాల మల్లారావు, వార్డు మెంబర్లు కొడారి సహేందర్, గోపు కవిత, దూడం రాజయ్య, భాష వేన



కుమార్, గువ్వాడి శివ అంగన్వాడి ఆయా దూడం రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి

### పెరుగుతున్న మహిళల ఆర్థిక ప్రగతి కి ఇందిరా మహిళా శక్తి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: మహిళ లకు అనువైన, ఆర్థిక ఎదుగుదల కి ఇందిరా మహిళా శక్తి పథకం ఎంత గానో దోహద పడుతుందని దీనితో మహిళలు వ్యాపారవేత్త లుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాళ్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు బ్యాంకు లింకేజీ ద్వారా, స్త్రీనిధి నుండి పొందిన రుణాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తోందని, వాటిని పూర్తిగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపా రాల ద్వారా నిరంతర ఆదాయం పొందుతూ కుటుంబాల జీవన ప్రమాణా లను మెరుగుపర్చుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా, స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార నిర్వహ ణలో నైపుణ్యాలు పెంపొందించుకొని, నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు స్వావలంబన దిశగా ముందడుగు వేయడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అన్నారు.సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో రూ.1.20 లక్షల పెట్టుబడితో జై సాయి వర్ధన్ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు వి. శృతి, అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ.1.25 లక్షల పెట్టుబడితో వారాహి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు గజవెల్లి శశిరేఖ ప్రతాప్ లచే వనిత టీ స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాళ్ల ద్వారా ఆయా మహిళలకు నిరంతర ఉపాధి కలగడంతో పాటు ఇతర స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదర్శంగా నిలువనున్నారు ఈ కార్యక్రమంలో జ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హసన్ పర్తిలోని ఎంజెపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

హసన్ పర్తి, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి రోడ్డు లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల(కాజీపేట )ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.





ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించి బోర్డుపై రాయించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఉపాధ్యాయినులతో తరగతుల నిర్వహణ, చదువుల్లో విద్యార్థినుల ప్రగతి, పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు వంద శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎం జె పి ఆర్ సి ఓ రాజ్ కుమార్, ప్రిన్సిపల్ ప్రపుల్ల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పైడిపల్లి ఉర్సు ఉత్సవాలను సందర్శించిన కలెక్టర్

### ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన జిల్లా కలెక్టర్



వరంగల్ టౌన్, జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: పైడిపల్లి ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ హజ్రా రత్ నూరొద్దీన్ బాబా ను దర్శించుకొని దర్గా విశిష్టతను మత పెద్దలను అడిగి తెలుసుకొన్న అనంతరం చాదర్ సమర్పించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్ డి ఓ సుమ, ఖిలా వరంగల్, వరంగల్ తహసిల్దార్ లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల చుట్టూ తిరిగి విసుకు చెంది చావడానికి సిద్ధపడ్డాం

### గంగారపు లింగయ్య, జ్యోతి



నల్లబెల్లి ,జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లిమండలం రుద్రగూడెం గ్రామంలో గంగారపు లింగయ్య గంగారపు జ్యోతి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి మందు డబ్బాలతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరిస్తామని పై అధికారులతో ఫోన్లో మాట్లాడించి స్పష్టమైన హామీని ఇప్పించి సమస్యను సద్దుమన్పించారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు సంవత్సరాల నుండి వారి ఇంటికి వెళ్లే బాటను ఎలుకపెల్లి రాజు అనే వ్యక్తి ఆక్రమించుకొని ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుంటున్నారని ఈ విషయంలో గ్రామ కార్యదర్శి ని మొదలుకొని కలెక్టర్ వరకు వినతి పత్రాలు అందజేసి నప్పటికీ మాకు సరైన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఘనంగా పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు



వెంకటాపురం నూగూరు జనవరి 2 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లావెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, అటవిశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యకర్తలు జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు, బీసీ మరి గూడెం సర్పంచ్ సురిటి రాజేశ్వరి, కిసాన్ సెల్ నేత జల్లిగంపల కళాధర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు క్రాంతి కిరణ్, సీనియర్ నాయకులు అన్వర్ భాష, డర్ర రవి, మాజీ ఎంపిటిసి గార్లపాటి రవి, నాయకులు వేల్పూరి సత్యనారాయణ, మద్దుకూరి ప్రసాద్, కే. శ్రీను తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై వేడుకలను విజయవంతం చేయడం జరిగింది .







# జీవాలకు నట్టల మందు తప్పనిసరి వాడాలి

## పశుసంవర్ధక శాఖ పశు సంపద సహాయకులు శంకర్



టేకుమట్ల జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : జీవాల ( మేకలు గొర్రెల ) కు క్రమం తప్పకుండా నట్టల మందు త్రాగించుకోవాలని పశు సంవర్ధక శాఖ పశుసంపద సహాయకులు దాసరి శంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బండపల్లి గ్రామ సర్పంచ్ మేకల లత రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జీవాలకు నట్టల మందు కార్యక్రమానికి పశు సంవర్ధక పశు సంపద సహాయకులు దాసరి శంకర్ హాజరై నట్టల మందు వేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మేకల లత రాజు మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారులు పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ద్వారా వచ్చే ఉచిత మందులను గొర్రెల మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. జీవాలు ఏదైనా అనారోగ్యానికి గురైతే సంబంధిత టేకుమట్ల పశు వైద్య శాఖ అధికారులకు తెలియచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బండపల్లి గ్రామ గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు తుపాకుల ప్రభాకర్, గొర్రెల పెంపకం దారులు బండి శ్రీను, బండి సాంబయ్య, కన్నబోయిన బన్నీ, సింగర బోయిన ఐలయ్య, కాసర్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి

ములుగు, జనవరి2, మేజర్ న్యూస్ సూర్య: రానున్న ములుగు మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జెండా ఎగరాలంటూ బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు మండలంలో మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలకు సన్నద్ధం అవుతోందని, ఈ నేపథ్యంలో





ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో జరిగిన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎన్నికలు సమీపించినప్పుడు మాత్రమే కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చెన్న విజయ్, గోవింద్ నాయక్, సకినాల భవాని, భిక్షపతి మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



గీసుగొండ జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)పిఆర్టియు టి.ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర వాల్ క్యాలెండర్,టేబుల్ క్యాలెండర్ ను గీసుకొండ మండల విద్యాశాఖ అధికారి ఎస్.రవీందర్ జడ్.పి.హెచ్.ఎస్ మచ్చాపూర్ లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లం రవి ప్రాథమిక,ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సర్పంచ్ టీ షర్టు పంపిణీ



మహాదేవపూర్ జనవరి 2, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు.మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొంటున్న ఏకే 11 క్రీడాకారులకు హసీనాభాను అక్బర్ ఖాన్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జై హింద్ క్రికెట్ టీం కు టీ షర్ట్ లు పంపిణీ




మహాదేవపూర్ జనవరి 2.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్4 క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులకు జై హింద్ క్రికెట్ టీం కు మహాదేవపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ టీ షారట్స్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పనియాలకు అలవాటు కాకుండా,క్రిడలను అలవాటు చేసుకోవాలని,దాని ద్వారారక్త ప్రసారణ మెరుగుపడుతుందని, కండరాళ్లు, దృడంగా మారుతా యాన్ని, మానసిక ఒత్తిడి ఆందోళనలు తగ్గుతాయాన్ని,క్రీడలు శరీరానికి ఆహ్లాదన్ని కలిగిస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలొ బీజేపీ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్,బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేల వెంకటేష్,కొక్కు రాకేష్, ప్రశాంత్, టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఓసి గర్జన సభను విజయవంతం చేయాలి

## ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జయపాల్ రెడ్డి

చిట్యాల, జనవరి 2 మేజర్ న్యూస్: ఓసి హక్కుల సాధన కోసం ఈ నెల 11న హనుమకొండలో నిర్వహించే ఓసి జేఏసీ సింహగర్జన సభను విజయ వంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓసి సింహగర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓసి లో ఉన్న రెడ్డి, కమ్మ, వైశ్య తదితర కులాలు వేర్వేరుగా పోరాటం చేయడం వలన నష్టపోతునట్లు చెప్పారు. ఓసీలలో ఉన్న అన్ని కులాల వారు ఐక్యంగా పోరాడాలని విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనకబడికి పోతున్నామన్నారు. ఓసి హక్కుల సాధన కోసం జేఏసీగా ఏర్పాడి ఈ నేల11 నిర్వహించే సింహా గర్జనకు మండలంలో నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ జిల్లా, మండల నాయకులు దూదిపాల తిరుపతి రెడ్డి, చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి, పులి విజేందర్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మడికొండ రవీందర్ రావు, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 2 మేజర్ న్యూస్: పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, చిట్యాల పద్మశాలి మండలాధ్యక్షుడు కట్కూరి నరేందర్ లు ముఖ్య అతిధులుగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యత, సంఘ బలోపేతం, సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అనంతరం సంఘం నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తౌటం నవీన్, సామల రాజేందర్, చింతకింది శ్రీనివాసు, కొక్కుల రాములు, సామల రమేష్, నాగుల రమేష్, చింతకింది దశరథం, కొండబత్తుల రాజేందర్, సామల ధనుంజయ, చిప్ప విశ్వనాథం, లకుమ్ చంద్రమౌళి, చింతకింది సుధాకర్, అంకం సదానందం, ఈగ మార్కండేయ, ఓదెల శ్రీనివాస్, చింతల మహేందర్, సామల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ క్రీడాకారులకు జర్సీలు పంపిణీ



మహాదేవపూర్.జనవరి 2.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ పోలీస్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎం పి ఎల్ -4 ప్రీమియర్ లీగ్ ది రాయల్ వారియర్స్ టీంమ్ క్రీడాకారులకు కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి జెర్సీ ల ను స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు మాధరి మధుకర్ మరియు సాంబశివ,చిన్నరాజు, రాజబాపు,క్రీడాకారులు కెప్టెన్ నాగరాజు,వెంకటేష్ రవి,శేఖర్,అశోక్, సతీష్, అమీర్, రాహుల్, సిద్ధు, దేవేందర్,బిట్టు,కార్తీక్,బి ఎన్ రెడ్డి,సాకేత్, రాజుపాల్గొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం లో సర్పంచ్ సమ్మిరెడ్డి చూపిన చొరవ మాకెంతో స్ఫూర్తిఅని క్రీడాకారుల తరుపున వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# క్రమశిక్షణతో చదువుతూ ప్రభుత్వ ప్రోత్సాహాలను వినియోగించుకోవాలి

## ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ ఆఫీసర్ వెంకన్న

చిట్యాల, జనవరి 2 మేజర్ న్యూస్: కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ నోడల్ ఆఫీసర్ వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, అధ్యాపకులు, దాతల సహకారంతో ఏర్పాటు





చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలవుతున్న విద్యా, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. అనంతరం నోడల్ ఆఫీసర్ వెంకన్న మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు బోధిస్తున్న పాఠ్యాంశాలను క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణ, హాజరు శాతం మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం మరింత పెరిగుతుందని పేర్కొన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ వారు అందించే పౌష్టికాహారాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### అంగన్వాడి సెంటర్లను సందర్శించిన గ్రామ సర్పంచ్- నాంపెల్లి వీరేశం

టేకుమట్ల జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య : ఐసిడిఎస్ వారు అందించే పౌష్టికాహారాన్ని బాల బాలికలు, బాలింతలు, గర్భిణీ లు సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణాపూర్ వి సర్పంచ్ నాంపెల్లి వీరేశం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామంలో ఉన్నటువంటి మూడు అంగన్వాడి సెంటర్లను గ్రామ సర్పంచ్ నాంపెల్లి వీరేశం సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు కావలసిన పాలు, గుడ్లు, బాలామృతం, పోషకహారాలు కలిగినటువంటి వారికి రోగ నిరోధక శక్తిని అందించే డైట్ ను తప్పక అందించి, సుఖ ప్రాసవాలు అయ్యే విధంగా ఆహార పదార్థాలు అంగన్వాడి సెంటర్లు అందించాలని, దాంతోపాటు చిన్న పిల్లలకు కూడా సరైనటువంటి ఇమ్యూనిటీ అందించే పోషకా ఆహార పదార్థాలను అందిస్తూ వారికి చదువును కూడా అందించడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా అంగన్వాడి సెంటర్లు బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కుమార్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి



స్టేషన్ ఘనపూర్, జనవరి 02,మేజర్ న్యూస్(సూర్య): భారత కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ముగింపు సభ ఈ నెల 18 వ తేదీన ఖమ్మంలో జరుగనుంది. ఈ సందర్భంగా సిపిఐ జనగాం జిల్లా సమితి ఆధ్వర్యంలో జీపుజాత శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చేరుకుంది. సిపిఐ స్టేషన్ ఘనపూర్ డివిజన్ కమిటీ జీపు జాతకు సాదర స్వాగతం పలికింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సహాయ కార్యదర్శి ఆదిసాయన్న మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతర పోరాటాలు నిర్వహిస్తు ప్రజా పోరాటాలే ఊపిరిగా నేడు శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని అన్నారు జనవరి 18 న ఖమ్మంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభ జరగనుందని ఆ సభకు దాదాపు 44 దేశాల కమ్యూనిస్ట్ ప్రతినిధులు హాజరవుతారని ప్రజలు కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి కమ్యూనిస్ట్ పార్టీ శత జయంతి ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు మహ్మద్ యునస్, సత్యం, సిపిఐ మండల కార్యదర్శి సముద్రాల రాజు, తోట రమేష్ ఆశీర్వాదం,రహమతుల్లా, జీడీ ఎల్లయ్య, ప్రజా నాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టిన గుగులోతు జుమ్మీ లాల్ నాయక్

**వెంకటాపురం ఎంపీడీవో గుగులోతు జుమ్మిలాల్ నాయక్**





వెంకటాపురం నూగూరు జనవరి 2 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల ఎంపీ డీవో అధికారిగా గుగులోత్ జుమ్మిలా ల్ నాయక్ శుక్ర వారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో వెంకటాపురం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జి. రాజేంద్ర ప్రసాద్ పంచాయతీ ఎన్నికల కౌంటిం గ్ రోజైన డిసెంబర్ 17న కార్యాల యంలో విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో మృతి చెందడంతో, అప్పటి నుంచి ఏటూరునాగారం ఎంపీడీవో శ్రీనివాస్ ఇన్చార్జి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వెంకటాపురం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ జుమ్మి లాల్ నాయక్ను పూర్తిస్థాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమి స్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది , శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికే అభినందలు తెలియజేయడం జరిగింది.

## ఓసీ సింహగర్జన సభ విజయవంతం చేయాలి

**ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ రెడ్డి**



రేగొండ,జనవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): ఓసీ సింహగర్జన సభ విజయవంతం చేయాలని ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పత్తి బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింహ గర్జన బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ కులానికి మేము వ్యతిరేకం కాదని ఓసీ కులాల హక్కులు, సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ నెల 11వ తేదీన హన్మకొండ లోని ఆరట్స్ కాలేజీలో జరిగే ఓసీ సింహ గర్జన సభను విజయవంతం చేయడానికి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ ఆదాయ పరిమితి రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఒకసారి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తీసుకుంటే ఐదు సంవత్సరాలు ఉపయోగపడేలా మార్పులు చేయాలని, అన్ని కులాలకు ఉద్యోగ వయో పరిమితి ఒకే రకంగా ఉండేలా చట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ రాష్ట్ర నాయకులు దూదిపాల తిరుపతి రెడ్డి, చిట్టిరెడ్డి వెంకట్ రెడ్డి, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల సుమన్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి, గొగుల చంద్రాకర్ రెడ్డి, నాయకులు సామల పాపిరెడ్డి, సామల తిరుపతి రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, గోగుల అశోక్ రెడ్డి, గండ్రెడ్డి లింగారెడ్డి, దొడ్ల రాజిరెడ్డి, పత్తి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు గుర్తింపు కోసమే

# ఫార్మర్ రిజిస్ట్రేషన్

**జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్ కుమార్**



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 2 (మేజర్ న్యూస్): రైతులకు గుర్తింపు నెంబర్ కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రవేశపెట్టిందని జిల్లా వ్యవసాయ అధికారి వి సురేష్ కుమార్ తెలిపారు. జిల్లాలోని రైతు సోదరులు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ అనగా ప్రతి రైతుకి ఒక గుర్తింపు నెంబరు కేటాయించుటకు నిర్ణయించినట్టు తెలిపారు. దీనికిగాను పట్టాదారు పాసుబుక్కున ప్రతి ఒక్క రైతు తమ సమీప మీసేవ కేంద్రంలో గాని లేదా వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గాని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆయన కోరారు. యాసంగి పంటలకు సంబంధించి ములుగు జిల్లాకు కావలసినటువంటి యూరియా సరఫరా చేయుటకు ప్రభుత్వపరంగా వ్యవసాయ శాఖ పరంగా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

# శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన

# ద్రోహుల్లారా ఖబర్దార్

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

రాయపర్తి/జనవరి 2(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని బంధన పల్లి గ్రామంలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి ఇటివల గుర్తు తెలియని వ్యక్తులు నిపంట్టించారు.శుక్రవారం ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ బీజేపీ నాయకులతో కలిసి పశిలించారు.అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్, హిందూ స్వరాజ్యం కోసం మొగలాయిల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన చత్రపతి శివాజీ మహారాజ్ 100 కోట్ల భారతీయుల ఆరాధ్య దైవం అన్నారు.శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలి రాజకీయ బేషజాలకు పోయి నిందితులను తప్పిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. పోలీసులు, ప్రభుత్వం నిందితులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ నుండి శివాజీ స్ఫూర్తితో గెరిల్లా యుద్ధం చేయాల్సి వస్తుందని అన్నారు. బంధన పల్లి ప్రశాంతంగా ఉండాలంటే తక్షణమే చత్రపతి శివాజీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.లేదంటే హిందూ సంఘాల నేతలు చట్టాన్ని అతిక్రమించాల్సి వస్తుందని,హిందువుల ఆగ్రహా నికి గురికాకుండా ఉండాలి అంటే రాయపర్తి పోలీసులు తక్షణమే నిందితులకు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. భారతీయుల్లో స్వతంత్ర కాంక్షను రగిలించిన హిందూ వీర సింహం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరం అన్నారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి హిందూ దేవాలయాల పైన హిందూ వీరుల విగ్రహాల పైన దాడులు జరుగుతున్నాయన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెబుతామని,వచ్చేది బిజెపి ప్రభుత్వమే తర్వాత తప్పక వీటన్నిటి పైన చర్యలు ఉంటాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా



క్షీణించాయని అన్నారు హిందువులు లక్ష్యంగా అనేక దాడులు జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు.శివాజీ విగ్రహం ధ్వంసం చేసిన నిందితుల వెనుక ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, మాచర్ల దీన్ దయాళ్, గడల కుమార్, జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రవణ్, బీజేపీ జిల్లా నాయకులు వడ్లకొండ రవి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి జిల్లా నాయకులు చింతం రాజు, వంచనగిరి రాజ్ కుమార్, మామిడాల సతీష్, బొడకుంట్ల శివశంకర్, వడ్లకొండ రవి, బీజేవైఎం నాయకులు గణేష్, సందీప్, సుమన్, మహంత్ మరియు శివాజి చత్రపతి విగ్రహ కమిటీ సభ్యులు, గ్రామ యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 8 ఫీట్ల వెడల్పుతో సైడ్ కాలువలు నిర్మించాలి

### ఆర్ అండ్ బి అధికారులను కోరిన గాంధీనగర్ సర్పంచ్

### సానుకూలంగా స్పందించిన అధికారులు

గణపురం రూరల్, జనవరి 02 మేజర్ న్యూస్ సూర్య: గాంధీనగర్ జంక్షన్ లో నూతనంగా చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా ఐదు ఫీట్లతో నిర్మించనున్న సైడ్ కాల్వను ఎనిమిది పీట్లకు పెంచాలని గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్ ఆర్ అండ్ బి అధికారులకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని వర్షం నీరు మొత్తం మెయిన్ రోడ్డు సైడ్ కాలువలకు వస్తుందని దాంతో ఐదు ఫీట్ల నిడివి సైడ్ కాలువలు ఇబ్బందికరంగా మారుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయంగా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి సంబంధిత కాంట్రాక్టర్ ఎనిమిది ఫీట్ల సైడ్ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సర్పంచ్ శ్రీనివాస్ అధికారులను కోరారు. ఈ విషయంగా గ్రామపంచాయతీ నుండి అధికారికంగా లేఖను అందజేశారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ సహేంద్రభిక్షపతి



రాయపర్తి/జనవరి 2(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలను శుక్రవారం సర్పంచ్ గారే సహేంద్రబిక్షపతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చీరలతో మహిళల ఆత్మగౌరవం పెరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీలేని రుణాలను అందజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్,కారోబార్ మల్లయ్య,సీఏ లు పుష్ప,శ్రీలత, యాకయ్య ,సంధ్య ,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



స్టేషన్ ఘనపూర్, జనవరి02,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సింగపురం భాస్కర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో చింత శ్రీనివాస్, వినోద్ కుమార్, కిట్టు, ప్రవీణ్, విక్రమ్, అరవింద్,అభిలాశ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి పరామర్శించిన గురుకులం సిబ్బంది



కాటారం, జనవరి 02, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న జక్కు వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు .శుక్రవారం గురుకుల పాఠశాల సిబంధి విరయ్యా కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాటారం గురుకులంలో గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించారని, ఏ ఉద్యోగికి ఏ సమస్య వచ్చిన స్పందించి ముందుండేవారని తెలిపారు.వీరయ్య మృతి బోధన సిబ్బందికి తీరని లోటాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘా రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్, కాటారం గురుకులం ప్రిన్సిపాల్ మాదవి, మాజీ ప్రిన్సిపాల్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ కల్పన, వైస్ ప్రిన్సిపాల్ బలరాం, రజినీకాంత్, గురుకులం పార్ట్ టైం సంఘా జిల్లా అధ్యక్షులు భూక్యా రాజు, పి ఇ టి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,కృష్ణమాచారి, , సంతోష్, గోపాలకృష్ణ, నరసింహ ఎస్ రాజు, కోచ్ వెంకటేష్, రాజయ్య,నాన్ టీచింగ్ పక్షాన పెండ్యాల సత్యనారాయణ, అల్లం మల్లయ్య, హట్కర్ రాజు, రాజయ్య, ఖమ్మం నాగయ్య బాపూజీ ఉన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలి

### సర్పంచ్ పెదగోని నాగరాజు



రాయపర్తి/జనవరి 2(మేజర్ న్యూస్ సూర్య): ఉచిత నట్టల నివారణ మందులను గొల్ల, కురుమలు వినియోగించుకోవాలని సర్పంచ్ పెదగోని నాగరాజు అన్నారు. మండలంలోని మొరిపిరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నట్టల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల కుటుంబాలు జీవాలపై ఆధారపడి జీవిస్తారని అన్నారు.నట్టలు నివారణ మందులతో జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగాపంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను గొల్ల కురుమలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుక్కల మహేందర్,పశు వైద్య సహాయకులు వెంకటయ్య,గణేష్,గొల్ల కురుమలు వేల్పుల శ్రీనివామార్, బొమ్మరబోయిన మహేష్, ఏనుగు ఐలయ్య, ఏనుగు యాదయ్య, బొమ్మరబోయిన సోమయ్య, జోగు బుచ్చం, బుర్రి మల్లేశం, నాలీ వెంకన్న, వేల్పుల జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుందారం గ్రామ పాఠశాలలను సందర్శించిన నూతన సర్పంచ్ పాలకవర్గం

### - ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయ బృందం

లింగాలఘణపూర్ జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు నేడు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల సమస్యలను వారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కుక్కట్ల రాజు , ఉప సర్పంచ్ రవి మరియు వార్డు సభ్యులు పాఠశాలలోని తరగతి గదులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.సర్పంచ్ హామీ : ఈ సందర్భంగా సర్పంచ్ కుక్కట్ల రాజు మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ పాలకవర్గం పూర్తి సహకారం అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యత" అని పేర్కొన్నారు. కృతజ్ఞతలు : పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చినందుకు ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, వార్డ్ సభ్యులు : బైరు శ్రీకాంత్, సజ్జన ఉదయ్, సంధ్యారాణి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బిట్ల రవి శంకర్,





ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కిషోర్, కరోబార్ యాదగిరి, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, జనవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చీన్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని డప్పు తండాకు చెందిన గుగులోత్ రాములు గురువారం అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న చీన్య తండా సర్పంచ్, ఇనుగుర్తి మండల శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా అధ్యక్షుడైన జాటోత్ హరిచంద్ నాయక్,చీన్య తండా ఉప సర్పంచ్ గుగులోత్ కవిత సురేందర్ శుక్రవారం మృతుడి స్వగృహానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ బిచ్య, అజ్మీర బావ్ సింగ్, గాడుదుల రాజాలు, జాటోత్ దేశ్యా నాయక్, జాటోత్ వెంకన్న,గుగులోత్ రాంజీ, జరుపుల రమేష్,గుగులోత్ రాజు, భూక్య కిషన్,పరుపాటి రవీందర్ రెడ్డి, పచ్చిపాల దర్గయ్య, వర్దోలు వెంకన్న, గుండెబోయిన అశోక్, పలావత్ వెంకన్న, ఉమ్మగాని మల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ భూక్య ఈశ్వరమ్మ



కేసముద్రం,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య) కేసముద్రం మండలం, ధర్మారం తండ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మారం తండ అంగన్ వాడీ కేంద్రాన్ని శుక్రవారం ధర్మారం తండ గ్రామ సర్పంచ్ భూక్య ఈశ్వరమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ అంగన్వాడీ కేంద్రంలోని వివిధ రిజిస్టర్ లతోపాటు స్టాకును పరిశీలించారు.అనంతరం 7 నెలల నుండి 3 సంవత్సరాల వయసు కలిగి ఉన్న బాల,బాలికల తల్లులకు బాలామృతం పంపించేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలు,బాలింతలకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఈశ్వరమ్మ, నంద్య నాయక్ దంపతులను అంగన్ వాడీ టీచర్ బానోత్ పద్మ, ఆయా బానోత్ అరుణ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భూక్య నంద్య నాయక్, గ్రామ ఉప సర్పంచ్ బానోత్ భాస్కర్, వార్డు సభ్యులు దేవసోత్ వసంత తోపాటు గుగులోత్ రాందాస్, దేవసోత్ వెంకన్న,గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులు నునావత్ ప్రియాంక, బానోత్ సమ్మక్క,బానోత్ మంగమ్మ,బానోత్ పావని, నునావత్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పోటీలకు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

### - ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి






దంతాలపల్లి,జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పోటీలకు జడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 30న జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లిలో నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలలో విద్యార్థులు ఎల్ల బోయిన శ్రీవాత్సవ్, ఎల్లబోయిన శ్రీ దీక్షితలు ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొంది, గజ్వేల్లో జరిగే రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను,దీనికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో జరిగే గణిత ప్రతిభ పోటీలలో మంచి ప్రతిభ కనపర్చి మొదటి మూడు స్థానాలలో రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని మంజుల,గణిత ఉపాధ్యాయులు రవి చందర్,శ్రవణ్ కుమార్,రమేష్,శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఐ,ఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



ఇనుగుర్తి, జనవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చీన్య తండా గ్రామ సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, ఉపసర్పంచ్ గుగులోత్ కవిత సురేందర్, నూతన వార్డు సభ్యులుతో పాటు ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి శుక్రవారం ఇనుగుర్తి పోలీస్ స్టేషన్లో కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ బిచ్య,అజ్మీర బావ్ సింగ్,జాటోత్ దేశ్యా నాయక్,జాటోత్ వెంకన్న,గుగులోత్ రాంజీ,జరుపుల రమేష్,గుగులోత్ రాజు,భూక్య కిషన్,పలావత్ వెంకన్న,మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ చెరుకు కార్తీక్




లింగాలఘణపూర్ జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ ని వడిచెర్ల సర్పంచ్ చెరుకు కార్తీక్ మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వారు చర్చించారు. ముఖ్యంగా గ్రామస్తుల భద్రత, రాత్రి పూట గస్తీ పెంచడం మరియు అసాంఘిక కార్యకలాపాల నివారణపై పోలీసుల సహకారం కోరారు. గ్రామ అభివృద్ధికి మరియు శాంతిభద్రతల పరిరక్షణకు పంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఇంచార్జీ దయ్యాల గణేష్, నాయకులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న పంజాల రవీందర్



ఇనుగుర్తి, జనవరి 02, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మాలోత్ లక్పతి మాతృ మూర్తి అయిన మాలోత్ పింప్లి శుక్రవారం గుండెపోటుతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు పంజాల రవీందర్ తన యూనియన్ సభ్యులతో కలిసి మృతురాలి స్వగృహానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవి,విజయ్,వీరన్న, ఇనుగుర్తి లైన్మెన్ యశ్వంత్,అంబేద్కర్,మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- ఉపాధ్యాయ హక్కుల సాధనకై, సంక్షేమానికై నిరంతర పోరాటం
- నాణ్యమైన విద్యను అందించడమే సంఘ ప్రధాన లక్ష్యం
- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి






దంతాలపల్లి,జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపిటిఎఫ్) దంతాలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం టీపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ (2026) ఆవిష్కరణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డిల చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, అందుకు విద్యాశాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. అనంతరం టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తుందని, నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా టిపిటిఎఫ్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల గౌరవం, భద్రత, సంక్షేమం కోసం టీపిటిఎఫ్ ముందుండి పోరాడుతుందని, అవసరమైతే ఉద్యమాలకూ సిద్ధమని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి తాలూరి రవీందర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి రిటర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని, ఉపాధ్యాయులకు నూతన పిఆర్సిని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, టీపీటీఎఫ్ మండల నాయకులు మాదాసు రాములు, బొబ్బిలి వెంకన్న,పరంకుశ చారి, రుద్రమరాజు, కవిత, స్వరూప, సునీత, విజయ్, యాకన్న , రామ్మూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలి

- డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు
- నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని ఆవిష్కరించిన ఎంఈఓ రాందాస్



నెల్లికుదురు జనవరి 2 మేజర్ న్యూస్(సూర్య) ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్నడి ఏ లను పిఆర్సి లను వెంటనే చెల్లించాలనిడి టి ఎఫ్ మండల అధ్యక్షుడు మండల రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోమధ్యాహ్న భోజనం సమయంలోడెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖనూతన క్యాలెండర్,డైరీలను జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు జలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారిరాందాస్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం డిటిఎఫ్ మండల అధ్యక్షులురాజుమాట్లాడుతూఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు, పిఆర్సి ఇవ్వకపోవడంతోఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే ఆరు డి ఏ లు పెండింగ్లో ఉన్నాయని,పిఆర్సి పెండింగ్లో ఉందని,వెంటనేపిఆర్ సి నివేదిక తెప్పించుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ సుధాకర్, జిల్లాకౌన్సిలర్ యాదగిరి,సభ్యులు రామస్వామి, బుచ్చిరామయ్య,వినయ్ కుమార్, రాగిరమేష్, దామెర రమేష్,ఉపేందర్,వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలు

- గ్రామ సమగ్రాభివృద్ధే మా లక్ష్యం
- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ





లింగాలఘణపూర్ జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, నియోజకవర్గంలోనే మన గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తెలిపారు. అదే విధంగా కొత్త పద్మశాలి గల్లి నుండి పాత పద్మశాలి గల్లి కి రోడ్డు మరియు డ్రైనేజీ పున‘ ప్రారంభం చెయ్యాలనే ఉద్దేశంతో పోచమ్మ గుడి వద్ద ఉన్న చల్ల అరుణ దేవి మరియు వారి కుమారుడు చల్ల సంతోష్ రెడ్డి వ్యవసాయం భూమిని కొంత భాగం ఇచ్చి సహకరించాలని కోరగా వారు సహృదయంతో పూర్తి సహకారంతో పూర్తి సహకారం తో ఏప్రిల్ మాసం నాటికి మళ్లీ రోడ్డు సేవలోకి తీసుకొద్దం అని అన్నారు. అదేవిధంగా ఇంటింటికీ మంచినీరు‘ పథకం కింద ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీటిని అందించాడనికి చర్యలు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రతిరోజూ చెత్త సేకరణ చేపట్టి ‘స్వచ్ఛ గ్రామం‘గా తీర్చిదిద్దుడానికి కార్యాచరణ,సాగునీటి కాలువల మరమ్మతులు మరియు రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా పర్యవేక్షిస్తున్నాం. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ.. “ఎన్నికల సమయంలో గ్రామస్థులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నాను. రాజకీయాలకు అతీతంగా, పారదర్శకమైన పాలన అందించడమే నా లక్ష్యం. ఈ అభివృద్ధిలో సహకరిస్తున్న వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు మరియు అధికారులకు ధన్యవాదాలు,“ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య, నాయకులు, పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో సీట్ బెల్ట్ ధరించని వారికి రోజా పూలు ఇచ్చిన రవాణా శాఖ మహేష్ గౌడ్






జనగామ టౌన్ జనవరి 2 మేజర్ న్యూస్ సూర్యజనగామ టౌన్ జాతీయ రోడ్డు భద్రత మాసొత్సవాలు (జనవరి ఒకటి నుండి జనవరి 31) భాగంగా జనగామ జిల్లా రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో వాహనదారులకు సీట్ బెల్ట్ పై అవగాహన కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినూత్న రీతిలో సీట్ బెల్ట్ ధరించని వారికి రోజా పూలు ఇచ్చి వాహనదారులు సీట్ బెల్ట్ ధరించమని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరు సిట్ బెల్ట్ తప్పకుండా ధరించలని రవాణా శాఖ తెలియజేసారు ఈ యొక్క కార్యక్రమంలో జనగామ ఏఎంవిఐ మహేష్ గౌడ్, కానిస్టేబుల్ ఎండీ సమ్మద్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ప్రపంచ తెలుగు మహాసభలకి చిర్ర సతీష్ కు ఆహ్వానం



దంతాలపల్లి,జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): ఆంధ్రప్రదేశ్ అమరావతిలో జనవరి,3,4,5 తేదీల్లో నిర్వహించే మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు తమకు ఆహ్వానం లభించిందని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ తనను ఆహ్వానం పంపారని మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ అకాడమీ డైరెక్టర్,యువ కవి,రచయిత,ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకుడు,ఇండియన్ సైబర్ యోధుడు చిర్ర సతీష్ ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వివిధ రాష్ట్రాల తెలుగు గవర్నర్లు,సినీ ప్రముఖులు,సాహితీ ప్రముఖులు,రాజకీయ నాయకులు,కవులు,కళాకారులు ఈ సభలలో పాల్గొంటారని తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలలో తెలుగు తల్లికి సహస్ర కవిత నీరాజనం పేరుతో వేయి మంది కవులతో జరగబోయే కవి సమ్మేళనంలో తెలుగు భాష గొప్పతనం గురించి కవిత వినిపించబోతున్నానని అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ తెలుగు మహాసభలుకు ఆహ్వానం రావడం పట్ల చిర్ర సతీష్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన వైద్యదికారి డాక్టర్ అనురాధ



జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్యజనగామ టౌన్ ఎన్ హెచ్ ఎం రాష్ట్ర 2026క్యాలెండర్ ఆవిష్కరణ డాక్టర్ అనురాధ , డాక్టర్ రేవతి వారి ఆధ్వర్యంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఇనాగ్రేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రమేష్ , యు.పి.హెచ్.సి స్టాఫ్ ఫార్మసీ ఆఫీసర్ స్వప్న ,నర్సింగ్ ఆఫీసర్ లావణ్య , హెల్త్ జ్యోతి అకౌంటెంట్ మమత , ఏ.ఎన్.ఎం.లు మంగ, అనిత , మణెమ్మ , ఉపేంద్ర రాజకుమారి ,ఏ.గణేష్ , నరేష్, కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలశారీరక మానసిక ఎదుగుదలకు క్రీడలు అత్యవసరం

### - ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య పిల్లలకు ఆటవస్తువులు బహుకరించిన ఉపాధ్యాయులు



నెల్లికుదురు జనవరి2 మేజర్ న్యూస్(సూర్య) పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు క్రీడలుఅత్యవసరమని ఎంపియుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని సీతారాంపురం గ్రామ ఎంపియుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యా యులు తమ సొంత ఖర్చులతోపిల్లలకు ఆటవస్తువులను ప్రధానో పాధ్యాయులు చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు ఆటవస్తువులు బహుకరించడంతో వారి ఆనందానికి అవధులు లేవని,ఆట వస్తువులను ఇవ్వగానే ఎగిరి గంతులు వేశారని అన్నారు.వారి కల్మషం లేని చిరునవ్వుతోఉపాధ్యాయులైన మా పనిఒత్తిడిని మర్చిపోతామని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు కుమార్, రవీందర్, మధు,ప్రశాంత్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దళితరత్న ఏడెల్లి సన్నీ



జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్యజనగాం జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దళితరత్న ఏడెల్లి సన్నీఈ సంవత్సరంలో ప్రజలు అందరూ కలకాలం సుఖశాంతులతో జీవించాలని ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని మీరు అనుకున్న ఆశయాన్ని నెరవేర్చుకోవాలని మీరు ఏ లక్ష్యానైన చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.

## బిర్రు ఇస్త్రారీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఉన్నత అధికారులు





జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్య : జనగామ జిల్లా ఎల్లంల మండలం బిర్రు ఇస్త్రారి శ్రీ పద్మ వంశీ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడుజనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలపడం జరిగింది అనంతరం కలెక్టర్ ని శాలువాతో సన్మానించడం జరిగింది ఇందులో భాగంగాబిర్రు ఇస్త్రారి శ్రీ పద్మ వంశీ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా కలెక్టర్ కు పెన్సిల్ నోట్ బుక్స్ అందజేయడం జరిగింది మరిన్ని పుట్టినరోజులు ఇదేవిధంగా సేవా కార్యక్రమాలు చేసుకుంటూ నిరంతరం కోనసాగాలని కోరుకుంటున్నాను అని కలెక్టర్ అన్నారు అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లికార్జున్ బిర్రు ఇస్త్రారి కి శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు మరియు రాష్ట్ర ఉన్నతాధికారులు శ్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనిత రామచంద్రం ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి వరంగల్ ఎంపీ కావ్య జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రాజమహేంద్ర నాయక్ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో జడల అనిల్ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో రవికుమార్ మృతి దిగ్భ్రాంతికరం

### - రవి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



లింగాల ఘణపురం జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : గుమ్మడీవెల్లి వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తూ మరణించిన గుమ్మడివెల్లి గ్రామ నివాసి రవికుమార్ పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నివాళులర్పించారు. మృతుడి నివాసానికి చేరుకున్న ఆయన, రవికుమార్ భౌతిక కాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు.అనంతరం రవి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "చిన్న వయసులోనే రవికుమార్ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరం. కష్టపడి పనిచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్న వ్యక్తిని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు," అని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొని రవి కుమార్ కి నివాళులర్పించారు.

## వేం ను కలిసిన ఆలేరు సర్పంచ్ నాయిని పద్మనెల్లి



కుదురుజనవరి 2 మేజర్ న్యూస్(సూర్య) నూతన సంవత్సరంలో మండలంలోని ఆలేరు గ్రామ సర్పంచ్ నాయిని పద్మ సత్యపాల్ రెడ్డిముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంగ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరడంతో సానుకూలంగా స్పందించారనిసర్పంచ్ పద్మ చరవాణిలో తెలిపారు.

## ఘనంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు



బచ్చన్నపేట జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)బచ్చన్నపేట మండల కేంద్రం లో మాజీ ఏం ఎల్ ఏ నియోజక వర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డీ జన్మదిన వేడుకలు మండల ఇంచార్జి హరిబాబు గౌడ్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డ్ ముఖ్య అతిథి గా పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసిన నాయకుడు ప్రతాప్ రెడ్డీ అని అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్,నీదిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణ రెడ్డీ, వెంకటరెడ్డి రెడ్డీ, జంగిటివిద్యనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, పిన్నింటి కావ్య శ్రీ,రవీందర్ రెడ్డి,సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి, మరియూ డైరక్టర్లు, సర్పంచులు అల్వాల నర్సింగరావు, ఇజ్జగిరి రాములు, నల్ల సిద్దినర్సమ్మ మల్లయ్య, బల్ల రవి మరియూ వార్డ్ సభ్యులు పట్టణ అధ్యక్షులు మహాత్మ చారీ, నాయకులు మైపాల్ రెడ్డీ, అల్వాల రమేష్, గుర్రం బాలరాజు,దిద్దిగా రమేష్, జిల్లా సందీప్ అరగొండ విజయ్,యూత్ అధ్యక్షులు హరీష్,రమేష్ రెడ్డీ, హరికృష్ణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారంలో పిఆర్టియు టిఎస్ ముందుంటుంది

### - మండల అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి
### - నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి



నెల్లికుదురు జనవరి 2 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలోపి ఆర్ టి యు టి ఎస్ ముందుండిసాధిస్తుందనిపిఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులుకొత్త నరసింహారెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోమధ్యాహ్న భోజన విరామ సమయంలోమండల అధ్యక్షులునరసింహారెడ్డి ఆధ్వర్యంలోమండల విద్యాశాఖ అధికారి రాందాస్ చేతుల మీదుగానూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నూతనసంవత్సరంలోఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలు నెరవేరాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు లక్ష్మణ్,రామ్మోహన్ రెడ్డి, సోమయ్య, యాదగిరి, కుమార్, సంజీవయ్య,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ.వెంకటరాజయ్య యాదిసభ జనగామ తపన పుస్తక పరిచయసభ పోస్టర్ ఆవిష్కరణ



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్):–జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలోఈనెల 4న జనగామ జిల్లా కేంద్రంలో జరుగనున్న దివంగత రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య యాది సభ,"జనగాం తపన" కవితా సంకలనం పరిచయ సభ పోస్టర్ ను జనగామలో సోమవారం ఆవిష్కరించారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు గౌతమ్ మోడల్ స్కూల్ లో ఈ కార్యక్రమానికి జి.కృష్ణ,అయిలా సోమ నర్సింహచారి అధ్యక్షత వహిస్తారు.ముఖ్య అతిథిగాకల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,విశిష్ట అతిధి గా నెల్లుట్ల రవీందర్ రావు, ఆత్మీయ అతిధులు పెసరు లింగారెడ్డి, మోతె సురేందర్ రెడ్డి పాల్గొంటారు.పుస్తకాన్ని తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ పరిచయం చేస్తారు. డా.యడవల్లి సైదులు, లగిశెట్టి ప్రభాకర్,పెట్లోజు సోమేశ్వరా చారి,పొట్టబత్తిని భాస్కర్,కోక్కొండ జగదీశ్వరి,కొట్టె శ్రీలత, చిలుమోజు సాయికిరణ్, మంతెన వీరనర్సయ్య, కొలిపాక బాలయ్య, పానుగంటి రామమూర్తి, సాంబరాజు యాదగిరి, జోగు అంజయ్య, రెడ్డి రత్నాకర్ రెడ్డి, కడకంచి పాపయ్య, రేణుకుంట్ల మురళి, నక్క సురేష్ పాల్గొంటారు.కార్యక్రమ నిర్వహణ, సమన్వయ కర్తగాడాక్టర్ వేముల సదానందం వ్యవహరిస్తారు. రంగరాజు ప్రసాద్ స్వాగతం, వందన సమర్పణ గడ్డం మనోజ్ కుమార్ చేస్తారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, నెల్లుట్ల రవీందర్ రావు, సెవెల్లి సంపత్, మంగళంపల్లి రాజు, జి.కృష్ణ,లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరా చారి, అయిలా సోమనర్సింహచారి,డాక్టర్ వేముల సదానందం, పొట్టబత్తిని భాస్కర్, రంగరాజు ప్రసాద్ పాల్గొన్నారు.

## దేవరుప్పుల కారోబార్ వెంకట్ రెడ్డిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

### - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్



దేవరుప్పుల జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కారోబార్ వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం వారి ఇంటికి వెల్లి వెంకటరెడ్డిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ సీనియర్ నాయకులు కారుపోతుల బిక్షపతి గోలి ఉప్పుల్ రెడ్డి నర్ర సోమశేఖర్ చింత యాదగిరి రెడ్డిరాజుల అబ్బసాయిలు చింత మల్లయ్య కారుపోతుల యాదగిరి గౌడిషాల మల్లేష్ పల్సం నరసింహులు కారుపోతుల సందీప్ ఉప్పుల సామ్రాట్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచిన మంతెన మణి






జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్యచింతకింది స్పూర్తి జన్మదిన సందర్భంగా తల్లిదండ్రులు రఘునాథ్ పల్లి మండల సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి రాజేశ్వరి జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా తమ కూతురు జన్మదిన వేడుకలు జరిపించారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణీకుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న స్పూర్తి చిట్టితల్లికి జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రఘునాథపల్లి నుండి సేవా కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా సమాజంలో జీవిస్తున్న నిరాశ్రయులకు మతిస్థిమితం లేని వారికి అనాధలు నిరుపేద కుటుంబాలకు తోచినంత చేయూతనందించి అండగా నిలబడాలని ప్రజలు యువత మీ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజవర్గ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై భారతదేశంలో ఆకలి చావులు లేకుండా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ, తదితరులు పాల్గొన్నారు

## భ్రమరాంబికా దేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన ఆలయనిర్మాణ దాత బుడిగె సతీష్ గౌడ్ సర్పంచ్ కొట్టెం వసంత కృష్ణ



గూడూరు జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రోజున భ్రమరాంబికా దేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడికి సతీష్ గౌడ్ మచ్చర్ల గ్రామ సర్పంచ్ కొట్టెం వసంత కృష్ణ, యాదవ సంఘం పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో దేవుని గుట్టపై కొలువైన మల్లికార్జున స్వామి ఆలయ బ్రాహ్మణ ప్రాంగణంలో భ్రమరాంబిక అమ్మవారి ఆలయ నిర్మాణం రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని ప్రతి సంవత్సరం ఈ ఆలయంలో పూజలు నిర్వహించడానికి భారీ సంఖ్యలో తరలి వస్తారని తమ ఇష్ట దైవంగా కొలుస్తారని ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు మల్లికార్జున స్వామి జాతర వైభవంగా జరుగుతుందని ఇప్పుడు నిర్మించబోయే బ్రమరాంబిక దేవి ఆలయంతో ఈ ప్రాంతం మరింత ఆధ్యాత్మికతను సంతరించుకొని అక్కడ ప్రజలు దేవతల ఆశీస్సులు తో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాడబోయిన నర్సయ్య ఆవుల రాములు పాల్గొన్నారు.స్థానిక సర్పంచ్ కొట్టెం వసంత కృష్ణ, యాదవ సంఘం పెద్దలు కాడబోయిన నర్సయ్య, ఆవుల రాములు, గ్రామస్తులతో కలిసి, ఆలయ నిర్మాణ దాత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడిగె సతీష్గౌడ్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్గౌడ్ మాట్లాడుతూ... గ్రామంలో దేవుని గుట్టపై కొలువైన మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబికా అమ్మవారి ఆలయ నిర్మాణం, రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, ఆలయంలో పూజలు చేస్తారని, తమ ఇష్ట దైవంగా కొలుస్తారని అన్నారు. ప్రతీ ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు మల్లికార్జునస్వామి జాతర వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఇప్పుడు నిర్మించబోయే భ్రమరాంబికా దేవి ఆలయంతో ఈ ప్రాంతం మరింత ఆధ్యాత్మికతను సంతరించుకుని, ఇక్కడి ప్రజలు దేవతల ఆశీస్సులతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ



కేసముద్రం,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ ఆదేశం మేరకు శుక్రవారం నుండి 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ టెస్టులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు సాయంత్రం 5.30 గంటల వరకు ఉండవలసిన పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్సీ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బందెలరాజు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని,వీటిని సద్వినియోగం చేసుకొని ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అయి తుది పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్,నర్సింహారెడ్డి, కృష్ణవేణి, యాదగిరి, మద న్మోహన్, శ్రీనివాసులు,ముదిగిరి సదయ్య, సురేష్,విజయ చందర్, భద్రాసింగ్, లక్ష్మి కుమారి, శ్రీవిద్య, నాగయ్య, రాజేందర్, శ్రీనివాస్, జ్యోతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణే లక్ష్యం గీతాంజలి స్కూల్లో అవగాహన కార్యక్రమం



మహబూబాబాద్ టౌన్, జనవరి 02 , మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు సాయి చరణ్, వెంకట్ రెడ్డి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, ప్రమాదాల నివారణపై వివరించారు. డైరెక్టర్ కోన కంచి రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయి

**- రైతులు ఆందోళన చెందవద్దు**

**- మండల ప్రత్యేక ఏ.శ్రీనివాస్ రావు**





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జనవరి 2.జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని మండల ప్రత్యేక ఏ.శ్రీనివాస్ రావు అన్నారు.శుక్రవారం బయ్యారం మాన గ్రోమోర్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడి రైతులతో పాటు కేంద్ర నిర్వాహకుడితో యూరియా అమ్మకాలపై పలు సూచనలు ఇచ్చారు.ఇర్సులాపురం గ్రామ రైతులు, మాన గ్రోమోర్ కేంద్రంలో సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉండటంపై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు రైతులకు యూరియా సమర్థవంతమైన వినియోగంపై అవగాహన కల్పించారు.అలాగే యూరియా నిరంతరం అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించి, ఎటువంటి ఆందోళన అవసరం లేదని రైతులకు స్పష్టంగా తెలియజేశారు.అదేవిధంగాబయ్యారం మండల కేంద్రంలో జీరో టిల్లేజ్ విధానంలో నేరుగా విత్తుతున్న మక్కజొన్న పొలాన్ని సందర్శించి, విత్తన దశలో ఎరువుల నిర్వహణపై రైతులకు మార్గనిర్దేశం చేశారు.జీరో టిల్లేజ్ విధానంతో ఖర్చులు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడి, తేమ ఎక్కువకాలం నిలిచి, పంట అభివృద్ధి బాగుంటుందని రైతులకు సూచించారు.

# ఓటర్ జాబితాలో లోపాలను సరిచేయాలి

**- కమిషనర్‌ను కోరిన సిపిఐ,కాంగ్రెస్ నాయకులు**





మహబూబాబాద్ జనవరి 02మేనేజర్ న్యూస్ (సూర్య):మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ల ముసాయిదా జాబితాలో లోపాలను సరిచేయాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫోర్ లీడర్ బి అజయ్ సారధి, కాంగ్రెస్ నాయకులు ఖలీల్, సురేష్ నాయుడు అన్నారు.శుక్రవారం సిపిఐ,కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో ఓటర్లు ముసాయిదా జాబితాలో లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయాలన్నారు. ముఖ్యంగా కొన్ని వార్డుల్లో వందలాది ఓట్లు పెరిగి కొన్ని వార్డుల్లో ఓట్లు తగ్గే ప్రక్రియలో లోపాలు ఉన్నాయాని వాటిని సవరించాలన్నారు.మన్సిఫల్ అధికారులు బి ఎల్ వోలు, వార్డ్ ఆఫీసర్లు సమగ్రంగా వార్డుల్లో పర్యటించి లోపాలను సరిచేయాలని కమీషనర్ ను కోరారు. ఓటర్ల ముసాయిదాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా విడుదల చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్,వీరవెల్లి రవి, ఎండి మహమూద్ గార రవి,చంద్రబోస్, శ్యామ్, దిలీప్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన లింగాలఘణపూర్ మండల నాయకులు





లింగాలఘణపూర్ జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య) : నూతన సంవత్సర వేడుకల సందర్భంగా లింగాలఘన్‌పూర్ మండల నాయకులు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. మండల అభివృద్ధిలో వంశీధర్ రెడ్డి గారు చేసిన కృషిని కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ఆయన నాయకత్వంలో మండలం మరింత ప్రగతి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం వంశీధర్ రెడ్డి గారు మండల ప్రజలకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, అందరి జీవితాల్లో ఈ ఏడాది సుఖసంతోషాలు నింపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ,మాణిక్యపురం సర్పంచ్ చౌదర్పల్లి విజయ్ భాస్కర్, మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ ప్రవీణ్ నాయక్

**- ఘనంగా సన్మానించిన పైడిపల్లి దర్గా భాషా**



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,జనవరి 2. బయ్యారం మండలం కొత్తపేట సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ని వరంగల్‌లో జరుగుతున్న ఊర్స్ ఉత్సవాలు హజ్రత్ సయ్యద్ నూరుద్దీన్ ఖాద్రి బాబా రహమతులల్లెదర్బార్ - ఏ-నూర్, పైడిపల్లి దర్గా వరంగల్ భాషా భాయ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ ని ఆహ్వానించారు.ఈ ఉత్సవాల్లో ప్రవీణ్ నాయక్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు.దర్గాలో ప్రత్యేక దర్శనం కల్పించారు.ఈ ఉత్సవాల్లో వార్డ్ మెంబర్లు చల్లా సురేష్,భూక్య శ్రీను, కొల్లిపాక రవి,చింతనూరి భాష, పెనుగొండ పుల్లయ్య,భూక్య బాలకృష్ణ,బానోతు రాజు,ఉన్నాం రామయ్య పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

**- ఇతర మండలాలకు అనుమతులు రద్దు చేయాలి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు**



దేవరుప్పుల జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల పరిధిలోని వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరిట అనుమతులతో అక్రమంగా ఇసుక రవాణాను ఇతర మండలాలకు, గ్రామాలకు తరలిస్తున్న ట్రాక్టర్లను వెంటనే రద్దు చేసి సహజ వనరులను, భూగర్భ జలాలను కాపాడాలని స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ మండల నాయకులు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ కారుపోతుల బిక్షపతి గౌడ్ చిలుపురం సోమయ్య గోలి ఉప్పల్ రెడ్డి చింత యాదగిరి రెడ్డిరాజుల కొండయ్య నర్ర సోమశేఖర్ రెడ్డిరాజుల అబ్బసాయిలు తోటకూరి దశరథ గోడిశాల మల్లేష్ కారుపోతుల యాదగిరి చింత మల్లయ్య ఉప్పల సామ్రాట్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో జారిపడి యువతి మృతి



గూడూరు జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం రోజున ప్రమాదవశాత్తు బావిలో జారిపడి యువతి మృతి చెందిన సంఘటన గూడూరు మండలంలో చోటుచేసుకుంది ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తేజావత్ రాంసింగ్ తండాకు చెందిన గుగులోత్ అఖిల (18 ) పదవ తరగతి వరకు చదువుకొని తల్లిదండ్రులకు వ్యవసాయ పనిలో చేతుడువాదోడుగా ఉంటుందని శుక్రవారం మేకలు మేపడానికి వెళ్లిన అఖిల ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందినట్లు తెలిపారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బావిలో నుండి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం కోసం గూడూరు ఆసుపత్రికి తరలించారని మృతురాలు తండ్రి గుగులోతు సూర్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం

## పేద విద్యార్థులకు దేవాలయం



### - గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం సందర్శించిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్. ఈ సందర్భంగా పాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్ ను, బాలికలకు అందించే ఆహార మెనూను పరిశీలించారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్యార్థులు ఎదురుకుంటున్న సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ సుకన్యతో ఆరా తీశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అంటేనే పేద విద్యార్థులకు ఒక నిలయమని, ఈ విద్యాలయం విద్యార్థులకు ఒక దేవాలయమని, ఇంతకు ముందు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్కని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లల ఆహార విషయంలో నిర్లక్ష్యం తగదని, మీకు ఎలాంటి సమస్యలున్నా నాకు తెలపాలని, నా వంతు సహకారం ఈ పాఠశాలకు అందిస్తానని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్, మండల కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్, నాయకులు పత్తేపురపు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో

# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### - కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు
### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టీపీసీసీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ గౌడ్



కేసముద్రం,జనవరి 2, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నీలం సుహాసిని భర్త నీలం దుర్గేష్ ముదిరాజ్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచు లు ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, సుమారు ఐదువందల మంది నాయకులు, కార్యకర్తలు, శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గాంధీభవన్ కు తరలివెళ్లగా వారికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పశుసంవర్ధ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి , కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు కదిర సురేందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,చిలువేరు సమ్మయ్య గౌడ్, బీసీ విభాగం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,మహమ్మద్ అయుబ్ ఖాన్, బానోత్ బాలు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్,బనిశెట్టి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రిపోర్టర్స్




ఆత్మకూరు, జనవరి 02, మేజర్ న్యూస్(సూర్య):పత్తిపాక గ్రామపంచాయతీ నూతన ఉప సర్పంచ్ తుడుం రాజు కి సీనియర్ జర్నలిస్ట్ కోల రాజేందర్ గౌడ్, ఆధ్వర్యంలో చిరు సత్కారం, జ్ఞాపిక అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ కోల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల లో ఎన్నుకోబడిన ప్రజా నాయకుడు తుడుం రాజు కి హృదయ పూర్వక ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ గత 20 సంవత్సరాలుగా బి ఆర్ ఎస్ పార్టీలో కొనసాగుతూ ప్రజా సేవలో అంకిత భావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు పొందడం చాలా గర్వకారణం అని, నిజానికి నిస్వార్థ పరంగా పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసే ప్రతి నాయకుడికి ఎన్నాళ్ళకైన విజయం వరిస్తుంది అనటానికి నిలువెత్తు నిదర్శనం మన ఉప సర్పంచ్ తుడుం రాజు అన్నారు నిజాయితీగా, నిబద్ధతతో వ్యక్తిగతంగా ప్రజల మనస్సును గెలుచుకున్న మహా నాయకుడు తుడుం రాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కదిలించే వార్త రిపోర్టర్ అర్షం మధు, పోతుగంటి సాంబారాజు, పెండేల కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి పుట్టినరోజు వేడుకలు



జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్యఈరోజు జనగామ నియోజకవర్గం ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ నియోజకవర్గం కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణ,జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జనగామ బ్లాక్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,మెడ శ్రీనివాస్, గాదేపాక రాంచందర్, బనుక సిద్దిరాజ్ యాదవ్, భాస్కర్, దుర్గేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, నరేందర్, తాంద్ర ప్రవీణ్,చిన్న,రఘు, ప్రకాశ్,రాజు,వివిధ మండలాల నాయకులు, వివిధ గ్రామాల, వార్డుల అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

### మాజీ కౌన్సిలర్ ముస్త్యల దయాకర్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్):-జనగామ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్ రావు, మాజీ కౌన్సిలర్ ముస్త్యల దయాకర్, వార్డు అధ్యక్షులు కావడి కిరణ్ మరియు అస్లం గారలు.

# సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

## పత్రం ఇచ్చిన సిపిఎం కార్యదర్శి జోగు ప్రకాష్



జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్యజనగామ పట్టణంలో పేరుకపోయిన సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం సిపిఎం జనగామ పట్టణ కమిటీ బృందం జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాష కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు అనంతరం సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతు జనగామ పట్టణంలో వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్లు మరియు జనగామలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా చేయాలని బాణాపురం ఇందిరమ్మ కాలనీ వీవర్స్ కాలనీ గిర్నిగడ్డ అంబేద్కర్ నగర్ శివార్ ప్రాంతాలలో సీసీ రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని అన్నారు జనగామ పట్టణంలో చిటకోడూర్ నుండి వాటర్ ఫిల్టర్ బెడ్డును శుభ్రం చేసి మంచినీరు అందించాలని అన్నారు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం కోసం నెహ్రూ పార్క్ దగ్గర సిగ్నల్ పాయింట్ గెస్ట్ హౌస్ దగ్గర సిగ్నల్ పాయింట్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర సిగ్నల్ పాయింట్ ఏర్పాటు చేయాలని అన్నారు . ఇందిరమ్మ ఇండ్లు ఇండ్లు లేని పేదలకు డబల్ బెడ్రూంలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి ఎండి అజారుద్దీన్ పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం నాయకులు ధరావత్ మహేందర్ పాల్గొన్నారు

# యూత్ కమిటీ ఎన్నిక




తరిగొప్పుల జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ తల్లి సంగం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చర్చి యూత్ కమిటీ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్దల సమక్షంలో మరియు స్థానిక సంఘ కాపరి రెవరెండ్ డా. సామ్యూల్ కరుణాకర్ మరియు సంఘ పెద్దల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నికలను ఏర్పాటు చేశారుయూత్ కమిటీ ప్రెసిడెంట్ గా యాటెల్లి శ్రీకాంత్ సెక్రెటరీగా చింతల దాస్ మరియు కోశాధికారిగా దామెర ప్రణయ్ కుమార్ ను ఎన్నుకున్నారు ఇందులో భాగంగా సంఘ పెద్దల కమిటీ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అనేక మంది యువతను చైతన్యం తీసుకురావడానికి మరియు ఇతర సేవా కార్యక్రమాలు జరిపించడానికి నూతన కమిటీని ఎన్నిక చేసుకోవడం జరిగింది

# ఆర్టిఐ అమలులో నిర్లక్ష్యం వీడేదెన్నడు

## కోర్టు ధిక్కరణ కేసులు దాఖలైనా మారని అధికారుల తీరు





MOST URGENT
COURT CASE

GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (GPM&AR) DEPARTMENT

// FORWARDED :: BY ORDER //

GOVERNMENT OF ANDHRA PRADESH
GENERAL ADMINISTRATION (GPM&AR) DEPARTMENT

(iii) Popularize the RTI Logo and RTI portal, and
(iv) Encourage the PIOs and AAS to do the free online Course on RTI.
(v) Strengthen Suo Moto disclosure and ensure the safety of RTI applicants.


2. All the Departments of Secretariat, All HODs and District Collectors are requested to review the progress in respect of each of the above items with the Public Information officers and Appellate Authorities under their control and ensure that the RTI Act is implemented properly.

MINNIE MATHEW
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
All Departments of Secretariat
All the HOD's

నర్సింహులపేట మండల కార్యాలయంలో అందని సమాచారం.నర్సింహులపేట జనవరి 2 సూర్యా మేజర్ న్యూస్. ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్యుడికి రక్షణ కవచంలా నిలవాల్సిన చట్టాలు ఉన్నత న్యాయస్థానాల తీర్పులు నేడు అధికారుల ఉదాసీనత వల్ల క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ) అమలు విషయంలో గౌరవ సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, వాటిని అమలు చేయడంలో అధికారులు స్పందించకపోవడం గమనార్హం.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల పరిధిలో సమాచార హక్కు చట్టం నీరుగారిపోతున్న తీరుపై యువ న్యాయవాది గాడిపెల్లి గణేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారుల వైఖరిని ఎండగట్టారు.ఉన్నత న్యాయస్థానల ఆదేశాలన్నా స్పందన లేదు.సమాచార హక్కు చట్టం దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించాలని గతంలో తేదీ 23.03.2023 రోజున సుప్రీంకోర్టు రీట్ పిటిషన్ సివిల్ నెంబర్. 1040 ఆఫ్ 2023లో అన్ని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అట్టి తీర్పును అమలు పరచడం లేదని తెలంగాణ హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్ నెం. 35172/2023కేసులో ధర్మాసనం ముందు గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఉన్నతాధికారులు అండర్ టేకింగ్ ఇవ్వడంతో తెలంగాణ హైకోర్టు కోర్టు తీర్పులను యధావిధిగా అమలు పరచాలని స్పష్టమైన తీర్పునిచ్చింది. ఈ తీర్పు వెలువడి సుమారు ఏడాది కాలం గడుస్తున్నా, అమలు చేయడంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి సరైన స్పందన లేదు. ఈ క్రమంలో తీర్పును అమలు చేయని రాష్ట్ర ఉన్నత అధికారులపై కోర్టు ధిక్కరణ కేసు నేం . 2375/2024) దాఖలు చేయగా రాష్ట్ర ఉన్నతాధికారులు స్పందించి సాధారణ పరిపాలన శాఖ వివిధ సందర్భాలలో జారీచేసిన ఉత్తర్వుల అమలు నేటికీ నర్సింహులపేట మండల పరిషత్ కార్యాలయం వంటి క్షేత్రస్థాయి కార్యాలయాల్లో ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాకపోవడం, కనీసం అధికారులు వారి ఆన్లైన్ లాగిన్లు తీసుకోకపోవడం ఇట్టి అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్‌ఆర్‌ఈజీఏ) నిబంధనల ప్రకారం, 15 రోజుల్లోపు వేతనం చెల్లించని పక్షంలో కార్మికులకు నష్టపరిహారం అందించాలి. ఈ నష్టపరిహారం చెల్లింపుల వివరాలను కోరుతూ న్యాయవాది గణేష్ నవంబర్ 14, 2025 న దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎంపీడీవో కార్యాలయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ నుండి నేటికీ ఎటువంటి సమాచారం లేదు. దానిపై అప్పీలు చేసినా ఉన్నతాధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం. పర్యవేక్షణ లోపంతోనే చట్టం నిర్వీర్యం.చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు దాటుతున్నా, అధికారులకు దీనిపై కనీస అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని న్యాయవాది గణేష్ విమర్శించారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలుకై జిల్లా కలెక్టర్లు సమన్వయ అధికారులుగా డి.ఆర్.వోలు నోడల్ అధికారులుగా నియమిస్తూ జీవో ఎమ్.ఎస్. నేం. 253 తేదీ. 12.01.2007 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వారు క్రమం తప్పకుండా రివ్యూలు నిర్వహించకపోవడం, సమాచార కమిషన్లు జరిమానాలు విధించడంలో జాప్యం చేయడం అధికారులకు చట్టాలంటే భయం లేకుండా చేస్తోందని ఆయన ఆరోపించారు.న్యాయస్థానం ఆదేశాలనే బేఖాతరు చేస్తూ స్పందించని అధికారుల తీరుపై మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.అధికారుల జవాబుదారితనం లోపించిన ఈ ఉదంతం ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆత్మకూరులో జమ్ము కాశ్మీర్‌లను మించిన మంచు తుఫాన్






ఆత్మకూరు జనవరి 02, మేజర్ న్యూస్ (సూర్య):శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో తెల్లవారింది మొదలుకొని ఉదయం 11 గంటల వరకు ఎడతెరిపిలేని మంచు కురిసిందని వాహనదారుడు అనుకుంటున్నారు. వాహనదారులకు వాహనాలు నడపడానికి ఇబ్బంది చేసుకున్నది అని చెప్పుకున్నారు . మంచువలన కంటిచూపు కనిపించలేదు. జమ్ము కాశ్మీర్ లను మించి మన దగ్గర కూడా మంచు కురిసింది అని మంచు తుఫాన్ వస్తుందా అని గ్రామస్తులు వాహనదారులు చెప్పుకొనుచున్నారు. చీకటి ఉన్నచో లైటింగ్ వేసుకుంటారు. లైట్లు వేసుకుని వాహనాలు నడుపుతారు. వర్షం పడితే గొడుగు పెట్టుకుంటారు. కానీ మంచు కురిస్తే వాహనదారులు ఎటు తోచని ఇబ్బందుల పాలు అయినారు. ఇలాగే కొనసాగితే కనీస అవసరాలు తీర్చుకోవడానికి కష్టమే అనుకుంటున్నారు.

# ఎస్టీ హాస్టల్ ఘటనపై కలెక్టర్ సీరియస్

- నిందితుడిపై చర్యలకు తల్లిదండ్రుల విన్నపం
- క్షేత్రస్థాయిలో తనిఖీ ఏటిడిఓ హసీనా



కొడకండ్ల,జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య)కొడకండ్ల,మండల కేంద్రంలోని డిసెంబర్ 31 బుధవారం రాత్రి జరిగిన విషయమై ఎస్టీ బాలుర వసతి గృహంలో పదో తరగతి విద్యార్థి ప్రభాకర్‌పై జరిగిన దాడి ఘటనపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హసీనా, స్పెషల్ ఆఫీసర్ విక్రమ్ శుక్రవారం హాస్టల్‌ను సందర్శించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు.అధికారులు హాస్టల్‌లోని విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి, బుధవారం రాత్రి జరిగిన దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలపై ఆరా తీశారు. ఇదే సమయంలో బాధిత విద్యార్థి ప్రభాకర్ తల్లిదండ్రులు అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తమ కుమారుడిని చిత్రహింసలకు గురిచేసిన నిందితుడిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు.ఈ ఘటనపై విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తప్పవు!

## - ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ
## - ముల్కనూర్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీ



భీమదేవరపల్లి, జనవరి 02(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, షాపింగ్ మాళ్లను క్షుణ్ణంగా పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఆహార పదార్థాల తయారీ నుంచి విక్రయం వరకు ప్రతి దశలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బిర్యానీతో పాటు, మాంసాహార పదార్థాల తయారీలో అనుమతించని రంగులు, రసాయనాలు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కిరాణా దుకాణాల్లో గడువు ముగిసిన ఆహార పదార్థాల విక్రయంపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. తనిఖీల్లో భాగంగా పలు హోటళ్ల నుంచి వివిధ రకాల ఆహార నమూనాలను పరీక్షల కోసం సేకరించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# ఇసుక అనుమతులను రద్దు చేయాలని
# తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయింపు

- ఇసుక అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది
- తహసీల్దార్ కార్యాలయానికి అడ్డుగా ఉండొద్దని సర్పంచ్‌ని ఖాళీ చేయించిన ఎస్ఐ
- గ్రామ సర్పంచ్ తీర్మానం లేకుండా ఇతర మండలాలకు ఇసుక అనుమతులు ఎలా ఇస్తారు
- కలెక్టర్ ఆదేశాల మేరకే ఇసుక అనుమతులు ఇస్తున్నామని బదులిచ్చిన ఎమ్మార్వో
- ఇతర మండలాలకు ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలి



దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ద కృష్ణమూర్తి గౌడ్‌దేవరుప్పుల జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల గ్రామ పరిధి వాగు నుండి ఇతర మండలాలకు ఇసుక అనుమతులను దేవరుప్పుల గ్రామ పాలకవర్గం తీర్మానం లేకుండా అధికారులు అనుమతులు ఎలా ఇస్తారని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించిన గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. గ్రామ సర్పంచ్ తీర్మానం లేకుండా ఇతర మండలాలకు గ్రామాలకు అధికారులు వారికి ఇష్టం వచ్చినట్లుగా అనుమతులు ఇవ్వడం సరికాదని మండిపడ్డ గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక అనుమతులు ఇచ్చామని సర్పంచ్ కి బదులిచ్చిన ఎమ్మార్వో. ఏదైనా ఉంటే కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి కలెక్టర్ తో మాట్లాడాలని తెలిపారు. ఎస్ఐ సృజన్ కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని తహసీల్దార్ కార్యాలయం ముందు అడ్డుగా కూర్చున్న సర్పంచ్ వార్డు సభ్యులు రైతులు గ్రామస్తులను ఖాళీ చేయించారు. ఇసుక అనుమతులను రద్దు చేయాలని ట్రాక్టర్లను వాగులోకి రాకుండా చేసే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించి కూర్చున్న సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కు అధికారులు నచ్చచెప్పడంతో ఎమ్మార్వోకు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని వినతి పత్రం అందజేశారు.



## టిపిసిసికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బొమ్మగాని విక్రమ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు



కొడకండ్ల, జనవరి 2 మేజర్ న్యూస్ (సూర్య)కొడకండ్ల మండలం లోనిరామవరం గ్రామనికి చెందిన బొమ్మగాని విక్రమ్ గౌడ్ శుక్రవారం పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ గౌడ్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,బీసీ వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, రాష్ట్ర అభివృద్ధి దిశగాకాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న చర్యలను అభినందించారు. దీనికి స్పందించిన శ్రీ మహేష్ గౌడ్ బీసీ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిసి సంఘము రాష్ట్ర నాయకులు, పూజారి యాకేందర్ గౌడ్, గిరగాని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీచుట్టూ పిచ్చి మొక్కలను తొలగిస్తున్న దృశ్యం
### - గ్రామ సర్పంచ్ భూక్య సోనియా హరిలాల్ నాయక్





నర్సింహులపేట జనవరి 2 సూర్యా మేజర్ న్యూస్.మండలంలోని పెద్దనాగరం స్టేజి గ్రామపంచాయతీ పరిధిలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల్లో విజయం సాధించిన శ్రీమతి భూక్య సోనియా హరిలాల్ నాయక్ ఇచ్చిన ఆమె మేరకు గెలిచిన వెనువెంటనే బాధ్యతలు స్వీకరించిన తర్వాత నాగారం స్టేజి నుండి నాగారం ఊరు వరకు ఉన్న స్టేజి గ్రామపంచాయతీ పరిధి వరకు రోడ్డు ఇరువైపుల చెట్లు క్లీన్ చేయించడం జరిగింది. అలాగే హాజ భూక్యతాండ నుంచి తార్సింగ్ తండా వైపు వెళ్లే దారిలో ఉన్న రహదారి వైపు ఇటువైపు రెండు పక్కల పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది నర్సరీ చుట్టు పిచ్చి మొక్కలు అమ్ముకోవడంతో వాటిని కూడా నీటిగా చేయడం జరిగినది గాడుదల సోమలింగం ఇంటి ముందు గత సంవత్సరము నుంచి పైపు లీకేజీ అవడంతో వారి ఇంటి ముందు బురద గుంట గా మారిన దానిని సర్పంచ్ దృష్టికి రాగానే వెంటనే దానిని గుంట తీపించి ఆ పైపులు మరమ్మతులు చేయడం జరిగినది పెద్దనాగారం స్టేజికి నూతనంగా ఎన్నుకోబడిన శ్రీమతి సోనియా హరిలాల్ చేసే సేవలకు గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుంటున్నాయి నాగారం స్టేజ్ సర్పంచి సోనియా హరిలాల్ చేసే అభివృద్ధికార్యక్రమాలుగ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



కొత్తగూడ జనవరి 02 (మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ నీ టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు తీగల రమేష్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం కొత్తగూడ యందు మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకు నూతన ఉత్సాహంతో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడ నరసింహారావు ,పోలారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సౌమ్య, ఉపాధ్యాయులు రేణేశ్వర్, సూర్యనారాయణ, రవి ,యాదగిరి, భరత్, శంకర్ లాల్, కోటేశ్వర్, కిషన్ ,వెంకన్న, సాంబయ్య పాల్గొన్నారు.

# నడికుడలో మద్యం సిండికేట్

- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు
- అధిక ధరలు లూజ్ విక్రయాలు చేసిన పట్టించుకోని అధికారులు
- మద్యం పట్టివేత కోసం ప్రైవేటు సైన్యం అనుమతి లేకుండా షాపు ఇండ్లలో తనిఖీలు
- గ్రామాలలోని బెల్ట్ షాపులకు ఆటోలో మద్యం సరఫరా




నడికుడ జనవరి 2 మేజర్ న్యూస్ సూర్య నడికుడి మండలం కేంద్రంలో గల బ్యాండ్ షాప్ సిండికేట్ గా మారి ప్రభుత్వం నుండి ఒకే షాపు కేటాయించగా ఒక షాపులో మద్యం అమ్మకాలు జరుపుతూ మరొక షాపులో సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలోని బెల్ట్ షాపులకు ఏదేచ్ఛగా మద్యాన్ని సరఫరా చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్మకాలు జరపడమే కాకుండా రోడ్డుపై మందుబాబులను ఆకర్షించేందుకు తినుబండారాలను సైతం అందించడం పలు విమర్శలకు తావిస్తోంది. నడికుడ మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉండగా ప్రతి గ్రామంలో రెండు నుండి ఐదు వరకు బెల్ట్ షాపులు నిర్వహించడం అందులో కల్తీ మద్యం అమ్మకాలు సాగించడమే కాకుండా లూజుగా అమ్మకాలు జరపడం అధిక ధరలకు మద్యం వికయాలు జరుపుతున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. నడి కూడ మండలానికి బెల్ట్ షాపులకు ఆటోలలో మద్యం బాటిల్లను సరఫరా చేయడం యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీ పట్టించుకున్న అధికారి కరువాయాడని పలువురు ఆరోపిస్తున్నారు. నడి కూడ మండలంలో గల గ్రామాలలో జరిగే శుభ అశుభ కార్యక్రమాలతో పాటు ఇతర అవసరాల నిమిత్తం నడికుడ మండలంలోని బెల్ట్ షాప్ లో కాకుండా సమీప పట్టణమైన పరకాల కరీంనగర్ జిల్లాలోని మద్యం షాపుల నుండి మద్యం బాటిల్ తీసుకొని వెళుతున్న వారిని సిండికేట్ గా ఏర్పడిన ప్రైవేట్ సైన్యం వారి నుండి మద్యం బాటిల్లను నడికుడి నుండి కాకుండా వేరే ప్రాంతం నుండి మీరు ఎలా తీసుకొని వస్తారని వెళ్తారని ప్రశ్నించడం ఆ మధ్యన్ని స్వాధీనం చేసుకోవడం పలు విమర్శలకు తావిస్తుంది. కిరాణా దుకాణం నడిపించుకునేవారు బెల్ట్ షాపులు నిర్వహించుకునే వారిని నడికుడిలోని బ్రాండ్ షాపు సిండికేట్ నుండి కాకుండా వేరే ప్రాంతాల నుండి మద్యం తీసుకొని వచ్చి అమ్మకాలు సాగిస్తున్నారని దుకాణాలకు ప్రైవేట్ సైన్యం ప్రవేశించి తనిఖీలు నిర్వహించడం ఆ దుకాణానికి సమీపంలో గల ఇండ్లలో సైతం బలవంతంగా వెళ్లి వారి ఇండల్లో సైతం మద్యం బాటీలు ఏమైనా ఉన్నాయా అని చెప్పని పరిశీలించడం వీరికి ఎవరు అధికారం ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నడికుడ మండల కేంద్రంలో గల ఒక వ్యాపారస్తిని ఇంట్లోకి సిండికేట్ ప్రైవేట్ సైన్యం అక్రమంగా ప్రవేశించి మీరు మా నడికుడి బ్రాండ్ షాప్ లో నుండి కాకుండా వేరే ప్రాంతాల నుండి ఎలా మద్యం తీసుకొని వస్తారని ప్రశ్నించడంతోపాటు ఇంట్లో తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. ఆ ఇంట్లో వారు ఒక కార్యక్రమానికి సంబంధించి పలువురితో మాట్లాడుకుంటున్న సందర్భంలో ఆ ప్రాంతంలో మహిళలు ఉన్నారని ఇంగిత జ్ఞానం కూడా లేకుండా ప్రైవేటు సిబ్బంది ఆ ఇంట్లో తనిఖీలు నిర్వహించడం ఆ సందర్భంలో ఆ ఇంట్లో ఉన్నటువంటి వారు సిండికేట్ ప్రైవేట్ సైన్యం సిబ్బందితో గొడవకు దిగినట్లు సమాచారం. ఏది ఏమైనా గ్రామాలలో బెల్ట్ షాపులలో అక్రమ అమ్మకాలపై తగు విచారణ జరిపించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

## నూతన మేడ్‌ప్లస్ ను ప్రారంభించిన ఎస్ఐ సృజన్ కుమార్ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్







దేవరుప్పుల జనవరి 02 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని శుక్రవారం నూతన మేడ్ ప్లస్ మెడికల్ షాపును ప్రారంభించిన ఎస్ఐ సృజన్ కుమార్ గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సంయుక్తంగా ప్రారంభించి మెడ్ ప్లస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాణ్యమైన మందులను మండల ప్రజలకు అందజేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడ్ ప్లస్ సిబ్బంది శరత్ చంద్ర ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దట్టమైన పొగమంచు నేపథ్యంలో వాహనదారులకు పలు సూచనలు తెలిపిన, డీసీపీ వెస్ట్ జోన్ రాజమహేంద్ర నాయక్

జనగామ టౌన్ జనవరి 2మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల వాతావరణంలో మర్పుల కారణంగా ఉదయం, రాత్రి వేళల్లో దట్టమైన పొగమంచు (ఫాగ్) ఏర్పడుతోంది. దీనివల్ల రహదారులపై దృష్టి పరిధి (విజిబిలిటీ) తగ్గి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ పోలీసుల తరఫున వాహనదారులకు ఈ క్రింది సూచనలు జారీ చేయడం జరుగుతోంది. వాహనదారులకు ముఖ్య సూచనలు వేగం తగ్గించండి: పొగమంచు ఉన్నప్పుడు నెమ్మదిగా, నియంత్రిత వేగంతో వాహనం నడపాలి. లో బీమ్ హెడ్‌లైట్స్ ఉపయోగించండి: హైబీమ్ వాడకండి ఫాగ్ లైట్స్ ఉంటే తప్పక ఉపయోగించాలి. సురక్షిత దూరం పాటించండి: ముందున్న వాహనానికి తగినంత గ్యాప్ ఉంచాలిసడన్ బ్రేకులు వేయవద్దు: క్రమంగా బ్రేక్ వేయాలి. రహదారి మార్కింగ్స్‌ను గమనించండి: సెంటర్ లైన్ ఎడ్జ్ లైన్స్‌ను అనుసరించండి. రెండు చక్రాల వాహనదారులు: హెల్మెట్ తప్పనిసరి; ప్రతిఫలించే (రిఫలెక్టివ్) దుస్తులు ధరించడం మంచిది. భారీ వాహనాలు అతి వేగం, ఓవర్‌టేకింగ్ నివారించాలి. ట్రాఫిక్ సిగ్నల్స్, పోలీసు సూచనలు తప్పక పాటించాలి మొబైల్ ఫోన్ వినియోగం నిషేధం. అత్యవసరం కాకపోతే ప్రయాణం వాయిదా వేయండి. ప్రజలకు విజ్ఞప్తిపొగమంచు పరిస్థితుల్లో స్వీయ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని బాధ్యతా యుతంగా ప్రయాణించండి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని డీసీపీ వెస్ట్ జోన్ తెలిపారు.



## కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి జనవరి 02 మేజర్ న్యూస్):–జనగామ నియోజకవర్గ ఇంచార్జ్,జన హృదయనేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా డీసీసీ జాయింట్ సెక్రటరీ గొలుసుల దుర్గేష్ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి మాజీ పిఏసీస్ చైర్మెన్ నిమ్మతి మహేందర్ రెడ్డి చెంచారపు కరుణాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు...